ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -96 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 24 జులై 2026

# భూ మోసాలకు 'బ్లాక్‌చెయిన్'తో చెక్..

**'మీ భూమి బ్లాక్ చెయిన్' పైలట్ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శ్రీకారం**

**నవంబర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు సన్నాహాలు**



**అమరావతి,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**
భూ రికార్డుల్లో పారదర్శకత, భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మీ భూమిబ్లాక్ చెయిన్' పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. భూ రికార్డులకు శాశ్వత భద్రత కల్పించే దిశగా రెవెన్యూ శాఖ రూపొందించిన ఈ వ్యవస్థ ద్వారా ప్రతి భూ పార్సెల్‌కు ప్రత్యేక డిజిటల్ ఐడీ కేటాయించి, ట్యాంపర్ ప్రూఫ్ సాంకేతికతతో లావాదేవీలు జరిగేలా చర్యలు చేపట్టారు.

మిగతా 2లో.

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం
# ఫాస్ట్-ట్రాక్ కోర్టు

**ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ**




**కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ**

**దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా**

**తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం**

**యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ**

**న్యూఢిల్లీ,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో

మిగతా 2లో.

## రూ.679.71 కోట్లుతో
# హైవే విస్తరణ
**ముదిగుబ్బ-కదిరి కి కేంద్రం భారీ నిధులు**



2లో.

# చేనేత కుటుంబాలకు ఏటా రూ.25వేలు

**గోదావరి పుష్కరాలకు రూ.50 కోట్లు మంజూరు**

**కొత్తగా నేతన్నల సేవలో పథకం అమలు**

**భీమవరంలో తొలి మహిళా ప్రైవేట్ వర్సిటీ ఏర్పాటు**

**మార్క్‌ఫెడ్‌కు రూ.300 కోట్ల రుణానికి ప్రభుత్వం గ్యారంటీ**

**భోగాపురం విమానాశ్రయం పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చ**

**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**అమరావతి,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**
గోదావరి పుష్కరాల సమర్థ నిర్వహణకు రూ.50 కోట్లు మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'నేతన్నల సేవలో' పథకం అమలుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని చెప్పారు. ఈ పథకం కింద చేనేత కుటుంబాలకు ఏటా రూ.25వేల ఆర్థికసాయం అందించనున్నట్లు వివరించారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను మీడియాకు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో మొదటి ప్రైవేటు మహిళా యూనివర్సిటీ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భీమవరంలో విష్ణు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ పేరిట దీన్ని

మిగతా 2లో.




# ప్రభుత్వ బడి నుంచి లూనార్ మిషన్‌కు..

**ఏపీ విద్యార్థినిపై మంత్రి లోకేశ్ ప్రశంసలు**

**గ్లోబల్ లూనార్ మిషన్‌కు ఏపీ విద్యార్థిని ఎంపిక**

**ధవళేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కందుల జెస్సీ**

**మిషన్ శక్తిశాట్ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో పనిచేయనున్న వైనం**

**విద్యార్థిని జెస్సీని అభినందించిన మంత్రి లోకేశ్**





2లో.

# విద్యార్థులపక్షాన మేం ఉన్నాం

**: గాంధీ స్మృతి వద్ద రాహుల్ గాంధీ నిరసన దీక్ష**

**నీట్-యూజీ 2026 పేపర్ లీక్ బాధితులకు విపక్షాల మద్దతు**

**గాంధీ స్మృతి వద్ద రాహుల్ గాంధీ నేతృత్వంలో నిరసన కార్యక్రమం**

**మొబైల్ ఫ్లాష్‌లైట్లతో విద్యార్థులకు సంఘీభావం తెలిపిన ఎంపీలు**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్**

**విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం**



2లో.

# మన ఎర్రచందనాన్ని దేశంలో ఎక్కడ దాచినా వదలొద్దు

**ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాలని అధికారులకు పవన్ ఆదేశం**

**స్మగ్లర్లతో పాటు కింగ్ పిన్‌లపైనా కఠిన చర్యలు తీసుకోవాలని సూచన**

**నిఘా కోసం డ్రోన్లు, ఆధునిక టెక్నాలజీ వినియోగించాలని దిశానిర్దేశం**

**గత రెండేళ్లలో 1239 మంది అరెస్ట్, 12 మందిపై పీడీ చట్టం ప్రయోగం**

**స్మగ్లింగ్ కేసుల్లో 95 శాతానికి పెరిగిన శిక్షల రేటు అని తెలిపిన అధికారులు**

**అమరావతి,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను సమూలంగా నిర్మూలించాలని, అక్రమ రవాణాపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని అత్యంత కఠినంగా అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి చెందిన

మిగతా 2లో.





# సీఎం రేవంత్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..

**48 గంటల్లో క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**గ్లోబరీనా టెక్నాలజీస్‌పై చేసిన ఆరోపణలపై వివాదం**

**48 గంటల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**లేదంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరిక**

**హైదరాబాద్,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లీగల్ నోటీసు పంపారు. గ్లోబరీనా టెక్నాలజీస్ సంస్థతో తనకు సంబంధాలు ఉన్నాయంటూ చేసిన ఆరోపణలపై 48 గంటల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పరువు నష్టం

మిగతా 2లో.

# సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర

**మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

**బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే**

**అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం**

**ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక**

**గ్లోబరీనా ముమ్మాటికీకేటీఆర్ బినామీ సంస్థ**

**గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి**

**పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది**

**గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి**

**హైదరాబాద్,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**
గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు



మిగతా 2లో.

# సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.

బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌక్‌లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..

**మొదటిపేజీ తరువాయి**

దావాతో పాటు సివిల్, క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని కేటీఆర్ తన నోటీసులో పేర్కొన్నారు. గ్లోబరీనా సంస్థలో తనకు ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు, యాజమాన్య హక్కులు లేదా బినామీ ప్రయోజనాలు లేవని ఆయన స్పష్టం చేశారు. సదరు సంస్థ తన బినామీ అని, సీబీఎస్ఈ కాంట్రాక్టులు ఇప్పించానని చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.

రాష్ట్రంలో అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి, రాజకీయ ప్రత్యర్థిపై ఇటువంటి నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని కేటీఆర్ పేర్కొన్నారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించాలనే రాజకీయ దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు.ద

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

**మొదటిపేజీ తరువాయి**

నిందితులను కొత్తగా తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్-2024' కింద విచారించనున్నారు.ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చట్టం కింద దోషులుగా తేలిన వారికి గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఈ కేసుల విచారణ కోసం తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. బాంబే, కలకత్తా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ హైకోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక కోర్టులు పనిచేయనున్నాయి. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగు కేసులను ఈ ఫాస్ట్-ట్రాక్ కోర్టులకు బదిలీ చేయనున్నారు.నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి ఈ కొత్త చట్టం కింద ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో రెండు కేసులు బాంబే హైకోర్టు పరిధిలోకి వస్తాయి. ఈ కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలను, హైకోర్టులను కేంద్రం అధికారికంగా కోరనుంది. రోజువారీ విచారణ జరిపి, కేసులను త్వరగా పరిష్కరించాలని ఈ అభ్యర్థనలో పేర్కొననుంది.నీట్‌తో పాటు యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్ వంటి ఇతర పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకేజీలు కూడా ఈ కొత్త చట్టం పరిధిలోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. యువత భవిష్యత్తు, సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. "యువత భవిష్యత్తును దెబ్బతీయాలని ప్రయత్నించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## వైసీపీ నేత సీదిరి అప్పలరాజుకు 14 రోజుల రిమాండ్

**అమరావతి,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**

వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు పలాస కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. రోడ్డు ప్రమాదం కేసులో తన కుమారుడిని రక్షించేందుకు ప్రయత్నించారన్న తీవ్ర ఆరోపణలపై పోలీసులు ఆయన్ను బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గురువారం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే, ఇటీవల అప్పలరాజు కుమారుడు ఆరవ్ నడిపిన బైక్ ఢీకొని దానయ్య అనే గొర్రెల కాపరి మృతి చెందాడు. ఈ కేసులో తన 18 ఏళ్ల కుమారుడిని కాపాడేందుకు అప్పలరాజు ప్రయత్నించారని పోలీసులు ఆరోపించారు. ప్రమాదానికి కారణమైన తన కుమారుడి స్థానంలో సిద్ధార్థ్ అనే మరో కుర్రాడిని నిందితుడిగా చిత్రీకరించేందుకు ఆయన యత్నించారని అభియోగాలు నమోదు చేశారు.అంతేకాకుండా, మృతుడి కుటుంబాన్ని డబ్బుతో ప్రలోభపెట్టాలని చూశారని, కేసుకు సంబంధించిన కీలక సాక్ష్యాధారాలను తారుమారు చేసి దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పోలీసులు తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. బుధవారం అరెస్ట్ చేసిన తర్వాత, గురువారం పలాస జీజీహెచ్ లో అప్పలరాజుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పలాస కోర్టులో ప్రవేశపెట్టారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, అప్పలరాజుకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ఆదేశాలతో అధికారులు ఆయన్ను అంపోలు జైలుకు తరలించారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## రూ.679.71 కోట్లతో హైవే విస్తరణ

### ముదిగుబ్బకదిరి కి కేంద్రం భారీ నిధులు

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జూలై 23,(రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీ సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ నుంచి కదిరి వరకు ఉన్న జాతీయ రహదారి-42 (ఎన్.హెచ్-42)ను ప్రస్తుతం ఉన్న 2 లేన్ల రహదారిని పేవ్డ్ షోల్డర్లతో కూడిన 4 లేన్ల జాతీయ రహదారిగా విస్తరించి బలోపేతం చేసేందుకు రూ.679.71 కోట్ల వ్యయంతో కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తన అధికారిక సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రకటించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన అనంతరం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు కర్ణాటకలోని పలు ప్రాంతాలకు బెంగళూరువిజయవాడకొలకతా (బీకేవీ) ఎక్స్‌ప్రెస్‌వే, తిరుపతి, చెన్నై నగరాలతో మరింత వేగవంతమైన అనుసంధానం ఏర్పడనుంది. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరుకు రవాణా వేగవంతమై, ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలు, పారిశ్రామికాభివృద్ధి, లాజిస్టిక్స్ రంగాలకు గణనీయమైన ఊతం లభించనుంది. ఈ ప్రాజెక్టులో 4 లేన్ల ప్రధాన రహదారి, సర్వీస్ రోడ్లు, ఒక ఫ్లైఓవర్, ఒక వాహన అండర్‌పాస్-కమ్-రోడ్ ఓవర్ బ్రిడ్జ్, ఒక ప్రధాన వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. దీంతో ప్రయాణికులు, వాణిజ్య వాహనాలకు మరింత సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుమారు రూ.680 కోట్లతో మంజూరైన ఈ ప్రతిష్ఠాత్మక రహదారి ప్రాజెక్టులో 70 శాతానికి పైగా భాగం ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం గుండా వెళ్లడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా ధర్మవరం నియోజకవర్గంలో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడటంతో పాటు, వాణిజ్య కార్యకలాపాలు విస్తరించి, కొత్త పెట్టుబడులు ఆకర్షితమై, ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి జాతీయ రహదారుల నిర్మాణం, మౌలిక సదుపాయాల విస్తరణ వేగంగా కొనసాగుతోందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## మన ఎర్రచందనాన్ని దేశంలో ఎక్కడ దాచినా వదలొద్దు

**మొదటిపేజీ తరువాయి**

ఎర్రచందనాన్ని దేశంలో ఏ మూలన దాచిపెట్టినా వదలొద్దని, స్మగ్లర్లతో పాటు వారి వెనుకున్న కింగ్ పిన్‌లపైనా ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే ప్రత్యేకమైన అటవీ సంపద ఎర్రచందనం. దీనిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై కూటమి ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంది. నిఘాను పటిష్ఠం చేసేందుకు డ్రోన్ పరిజ్ఞానం, అత్యాధునిక సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. స్మగ్లింగ్ ముఠాల నెట్‌వర్క్‌ను మూలాలతో సహా పెకిలించాలి" అని అన్నారు. ఇతర రాష్ట్రాల పోలీసు, అటవీ శాఖ అధికారులతో తక్షణమే సమన్వయం పెంచుకోవాలని, దేశంలో ఎక్కడైనా అక్రమ నిల్వలు ఉంటే వాటిని స్వాధీనం చేసుకోవాలని సూచించారు. స్మగ్లింగ్ ముఠాలకు నిధులు సమకూర్చే ఫైనాన్షియర్లపైనా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గత రెండేళ్లలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడంలో సాధించిన ప్రగతిని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కాలంలో మొత్తం 506 కేసులు నమోదు చేసి 1,239 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. స్మగ్లింగ్‌కు వినియోగించిన 372 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కీలకమైన 12 మంది ప్రధాన స్మగ్లర్లపై పీడీ చట్టం కింద చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో స్మగ్లర్లపై పీడీ చట్టం ప్రయోగించలేదని గుర్తుచేశారు.అంతేకాకుండా, గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి, అక్కడి అధికారుల సమన్వయంతో 35.6 మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇటువంటి అంతర్రాష్ట్ర ఆపరేషన్లు జరగలేదని వారు పేర్కొన్నారు. ఈ చర్యల ఫలితంగా గతంలో 3 శాతం కంటే తక్కువగా ఉన్న శిక్షల రేటు (కన్విక్షన్ రేటు) ఇప్పుడు 95 శాతానికి పెరిగిందని, నిందితులకు కోర్టులు శిక్షలు విధించేలా పటిష్ఠమైన ఆధారాలు సమర్పిస్తున్నామని వివరించారు. అన్ని శాఖల సమష్టి కృషితో ఎర్రచందనం సంపదను కాపాడతామని అధికారులు ధీమా వ్యక్తం చేశారు.

# భూ మోసాలకు 'బ్లాక్‌చెయిన్'తో చెక్..

**మొదటిపేజీ తరువాయి**

రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ల శాఖల సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ ప్రాజెక్టు ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్లు, భూ వివాదాలు, రికార్డుల మార్పిడి వంటి సమస్యలకు అడ్డుకట్ట పడనుంది. భూ రికార్డులకు 'సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్'గా ఈ వ్యవస్థ పనిచేస్తుందని అధికారులు వివరించారు.

ఎన్ఐసీ ఆంధ్రప్రదేశ్, ఎన్ఐసీ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సంయుక్తంగా హైపర్‌లెడ్జర్ ఫ్యాబ్రిక్ టెక్నాలజీతో ఈ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని ఆస్పరి, పెనుమూరు, రేపల్లె, గన్నవరం, కడియం, గుమ్మలక్ష్మీపురం, కొత్తవలస మండలాల్లో పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. మొత్తం 89 రీ-సర్వే గ్రామాల్లోని 1,37,763 భూ పార్సెల్ మ్యాప్‌లు ఈ ప్రాజెక్టు పరిధిలోకి వస్తాయి.

ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భూ రికార్డులలో లోపాల కారణంగా విలువైన భూముల విషయంలో మోసాలు, వివాదాలు పెరుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల భూ తగాదాలు అధికమయ్యాయని, 22ఏ పేరుతో కక్షసాధింపులు జరిగాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రక్షాళన, విముక్తి, భద్రత అనే మూడు ప్రధాన అంశాలపై దృష్టి సారించి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతోందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా భూ సర్వేలు నిర్వహిస్తూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని, పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో అందిస్తున్నామని తెలిపారు. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుటుపల్లి వంటి గ్రామాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు.'మీ భూమిబ్లాక్ చెయిన్' వ్యవస్థ ద్వారా భూ రికార్డులకు ట్యాంపర్ ప్రూఫ్ భద్రత లభిస్తుందని, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలు ఒకే వేదికపై పనిచేయడంతో భూముల కొనుగోలుఅమ్మకాల ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని సీఎం వివరించారు. పైలట్ ప్రాజెక్టును రెండు నెలలపాటు అధ్యయనం చేసి లోటుపాట్లను గుర్తించేందుకు ప్రత్యేక ఫిర్యాదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఇప్పటి నుంచి సర్వే పూర్తయిన గ్రామాలన్నీ బ్లాక్ చెయిన్ వ్యవస్థలోకి తీసుకురావాలని, నవంబర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'మీ భూమిబ్లాక్ చెయిన్' సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వతంగా ఫుల్ స్టాప్ పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని, రెవెన్యూ సమస్యలకు సమగ్ర పరిష్కారం చూపడం ద్వారా ప్రజల ఫిర్యాదులు గణనీయంగా తగ్గుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# చేనేత కుటుంబాలకు ఏటా రూ.25వేలు

**మొదటిపేజీ తరువాయి**

ఏర్పాటు చేయనున్నారు. శ్రీకాకుళంలో బ్రహ్మకుమారీస్ సంస్థకు మున్సిపల్ స్థలం లీజు కొనసాగింపునకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అగ్నిమాపక సేవల విస్తరణ పనులకు ఆమోదముద్ర వేసింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు సెంట్రల్ బ్యాంక్ నుంచి రూ.300 కోట్ల రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని పార్థసారథి తెలిపారు.గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సుమారు మూడు గంటలపాటు సమావేశం కొనసాగింది. భోగాపురం విమానాశ్రయం పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అలాగే రెండో దశలో 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై మరింత అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఈ అంశాన్ని మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించి, తదుపరి కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చేనేత కార్మికులకు 'నేతన్న భరోసా' కింద రూ.25 వేలు చొప్పున ఆర్థికసాయం అందించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 50 ఏళ్లలోపు ఉన్న వారికి బీపీఎల్ నేతలకు సంవత్సరానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. వెదుళ్లపల్లిలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ఏపీ కేబినెట్ నుంచి ఆమోదం లభించింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు సెంట్రల్ బ్యాంక్ నుంచి రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇవ్వడం వంటి అంశాలకు మంత్రివర్గం నుంచి ఆమోదం లభించింది. విష్ణు ఉమెన్స్ యూనివర్సిటీ, చలపతి యూనివర్సిటీలను ప్రైవేట్ యూనివర్సిటీల జాబితాలో చేర్చే ఆర్డినెన్స్‌పై కూడా మంత్రివర్గం చర్చించింది. అలాగే నేరడి బ్యారేజ్ నిర్మాణానికి రూ.641.10 కోట్ల పరిపాలనా అనుమతుల మంజూరుపై చర్చ జరిగింది. హెచ్ఎన్ఎస్-ఎస్ ఫేజ్-2 పనుల అంచనా వ్యయాన్ని రూ.241.20 కోట్ల నుంచి రూ.312 కోట్లకు పెంచేందుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. కేబినెట్ సమావేశంలో ఎల్‌నినోను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎలినోవా పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని చెప్పారు. తాగునీటి సరఫరా, పశువులకు మేతపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రులు, అధికారులకు సూచించారు. మెగా డీఎస్సీ అంశాన్ని ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలతో ముడిపెట్టి వైసీపీ రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. లేని వివాదాలను సృష్టించే ప్రయత్నాలు జరుగుతాయని, అలాంటి చర్యలపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

పొగాకు ధరల అంశాన్ని సమావేశంలో మంత్రులు ప్రస్తావించారు. ఈ అంశాన్ని వివాదాస్పదం చేసేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని మంత్రులు చెప్పగా.. వాళ్లకు ఎందుకు అవకాశం ఇవ్వాలని సీఎం ప్రశ్నించారు. ప్రభుత్వం పొగాకు రైతుల కోసం తీసుకున్న చర్యలను ప్రజలకు ముందుగానే వివరించాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు ముందే తెలియజేస్తే ప్రతిపక్షానికి అవకాశం ఉండదని, ప్రో-యాక్టివ్‌గా మంత్రులు ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాలు, పోలవరం ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ఒకే రోజు నిర్వహించే అంశంపై కేబినెట్‌లో చర్చ జరిగింది. పోలవరం ప్రాజెక్టు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. పోలవరం ప్రారంభోత్సవం, గోదావరి పుష్కరాల ప్రారంభ కార్యక్రమాలను విడివిడిగా నిర్వహిస్తే బాగుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు సమావేశంలో చెప్పినట్లు సమాచారం.

## విద్యార్థులపక్షాన మేంఉన్నాం

### : గాంధీ స్మృతి వద్ద రాహుల్ గాంధీ నిరసన దీక్ష

**న్యూఢిల్లీ,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**

నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ వివాదంతో నష్టపోయిన విద్యార్థులకు అండగా నిలుస్తూ ప్రతిపక్ష 'ఇండియా' కూటమి ఎంపీలు ఆందోళన చేపట్టారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో గురువారం సాయంత్రం ఢిల్లీలోని తీస్ జనవరి మార్గ్‌లో ఉన్న గాంధీ స్మృతి వద్ద వారు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు, నిరసనల్లో గాయపడిన వారికి సంఘీభావం ప్రకటించారు.అంతకుముందు, రాహుల్ గాంధీ నివాసంలో విపక్ష నేతలు సమావేశమయ్యారు. అనంతరం ప్రియాంక గాంధీ వాద్రాతో సహా పలువురు నేతలు బస్సుల్లో గాంధీ స్మృతికి చేరుకున్నారు. అక్కడ వారు తమ మొబైల్ ఫోన్ల ఫ్లాష్‌లైట్లను వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ఒక చేతిలో జాతీయ జెండాను, మరో చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుని కనిపించారు.

ఈ నిరసనపై రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. న్యాయం, జవాబుదారీతనం కోరుతున్న విద్యార్థులతో ప్రతిపక్షాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. "భారతదేశ విద్యార్థులు ఒంటరి కాదు. విద్యార్థుల పక్షాన నిలబడకుండా మమ్మల్ని ఎవరూ ఆపలేరు" అని పేర్కొన్నారు. నీట్ అక్రమాల తర్వాత ప్రాణాలు తీసుకున్న విద్యార్థులను స్మరించుకుంటూ, ఆందోళనల్లో గాయపడిన వారికి మద్దతుగా ఈ పోరాటం చేస్తున్నామని తెలిపారు.

## ప్రభుత్వ బడి నుంచి లూనార్ మిషన్‌కు..

### ఏపీ విద్యార్థినిపై మంత్రి లోకేశ్ ప్రశంసలు




**అమరావతి,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అరుదైన అంతర్జాతీయ ఘనతను సొంతం చేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కందుల జెస్సీ, ప్రపంచంలోనే మొట్టమొదటి గ్లోబల్ ఆల్-గర్ల్స్ లూనార్ క్యూబ్‌శాట్ మిషన్ అయిన 'మిషన్ శక్తిశాట్'కు ఎంపికయ్యారు.ఈ మిషన్‌లో భాగంగా జెస్సీ శాటిలైట్ రూపకల్పనలో అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో కలిసి పనిచేయనున్నారు. ఈ శాటిలైట్‌ను అక్టోబర్ 11న శ్రీహరికోటలోని 'షార్' కేంద్రం నుంచి ప్రయోగించనున్నారు. ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అంతరిక్ష ప్రయోగంలో భాగస్వామి కావడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.ఈ విజయంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. జెస్సీని అభినందిస్తూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రశంసలు కురిపించారు. "విద్యా రంగంపై మేం ఎందుకు ఇంతగా పెట్టుబడి పెడుతున్నామో అప్పుడప్పుడు ఇలాంటి కథలు గుర్తుచేస్తుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాల నుంచి అంతర్జాతీయ అంతరిక్ష మిషన్‌కు ఆమె ప్రయాణం, కలలు కనే ప్రతి యువతకు స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు."జెస్సీ, నువ్వు ఆంధ్రప్రదేశ్ గర్వపడేలా చేశావు. చంద్రుడిని, ఆపై శిఖరాలను అందుకోవాలని ఆశిస్తూ నీకు శుభాకాంక్షలు" అంటూ లోకేశ్ తన పోస్టులో అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు ఏజీఎస్ ఫౌండేషన్ చేయూత

**ఘనంగా'వీల్స్ ఆఫ్ హోప్' ప్రారంభం**

**డిస్కవర్ అనంతపురం ఏ.జీ. అనిల్ కుమార్**

**ఏజీఎస్ ఫౌండేషన్ ప్రతినిధి ఏ.జీ. ప్రమీలమ్మ**

**పాఠశాల విద్యార్థినులకు 22 సైకిళ్ల పంపిణీ**

**వెయ్యి సైకిళ్ల పంపిణీ లక్ష్యంగా ముందడుగు**



**అనంతపురం సంక్షేమం, జూలై 23,( రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు డిస్కవర్ అనంతపురం, ఏజీఎస్ ఫౌండేషన్ చేయూత అందించింది. ఈ సందర్భంగా ' వీల్స్ ఆఫ్ హోప్' ను ఘనంగా ప్రారంభించారు. రోజూ దూర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ నడుచుకుంటూ పాఠశాలకు వెళ్ళే బాలికలకు చేయూతనందించాలనే లక్ష్యంతో "వీల్స్ ఆఫ్ హోప్" కార్యక్రమం జరిగింది. గురువారం అనంతపురం 1వ రోడ్డులోని శారద బాలికల ఉన్నత పాఠశాలలో తొలి విడతగా 22 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు.



**"వీల్స్ ఆఫ్ హోప్"విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడాలి**

ముఖ్య అతిథులుగా డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకులు ఏ.జీ. అనిల్ కుమార్, ఏజీఎస్ ఫౌండేషన్ ప్రతినిధి ఏ.జీ. ప్రమీలమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత 14 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి, నోటుబుక్స్ పంపిణీ వంటి కార్యక్రమాలను 21 గ్రామాల్లో నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే సేవా కార్యక్రమానికి కొనసాగింపుగానే "వీల్స్ ఆఫ్ హోప్" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. విద్యార్థినుల విద్యాభివృద్ధికి దోహదపడాలనే ఉద్దేశ్యంతో రానున్న రోజుల్లో 1,000 మంది ప్రభుత్వ పాఠశాల బాలికలకు ఉచితంగా సైకిళ్లను అందించడమే లక్ష్యంగా వీల్స్ ఆఫ్ హోప్ ద్వారా భారీ ఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు

**బాలికల కలలను సాకారం చేయడమే 'వీల్స్ ఆఫ్ హోప్' లక్ష్యం**

ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది బాలికలు ప్రతిరోజూ కిలోమీటర్ల మేర నడిచి పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని, రవాణా సౌకర్యాల లేమి కారణంగా కొంతమంది విద్యార్థినులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పాఠశాలకు వెళ్లే దూరం లేదా ప్రయాణం ప్రధాన సమస్య కారణంగా ఏ ఒక్క బాలిక కూడా వారి చదువులు ఏ కారణం చేతనైనా మధ్యలో నిలిపివేయకూడదని, ఒక సైకిల్ ఆమెకు కేవలం ప్రయాణ సాధనం మాత్రమే కాదని, అది విద్య వైపు తీసుకెళ్లే ఆశ, ఆత్మవిశ్వాసం, స్వావలంబనకు ప్రతీక అని అన్నారు. అందులో భాగంగా ప్రతి బాలిక కూడానూ వారి కలలను సాకారం చేసుకునేలా చేయడమే 'వీల్స్ ఆఫ్ హోప్' లక్ష్యమన్నారు.

**విద్యార్థినుల బంగారు భవిష్యత్తుకు చేయూతనందించాలి**

ఏ.జీ. ప్రమీలమ్మ మాట్లాడుతూ విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, పాఠశాల హాజరు శాతం పెరిగి, చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థినిల కోసం ఉత్తరమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకులు ఏ.జీ. అనిల్ కుమార్, ఏజీఎస్ ఫౌండేషన్ ప్రతినిధి ఏ.జీ. ప్రమీలమ్మ నువిద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం పేద విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యను ప్రతి బాలికకు చేరువ చేయాలనే సంకల్పంతో "వీల్స్ ఆఫ్ హోప్" ప్రారంభమైందన్నారు. వీటి ద్వారా ప్రభుత్వ పాఠశాల బాలికల భవిష్యత్తుకు నూతన ఒరవడిని అందించిన వారవుతారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తపరిచారు. అనంతరం ఈ సేవ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు కాలిసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చేయూతనందించాలని పిలుపునిచ్చారు.

# నూతన వైస్ చైర్మన్లు ఏకగ్రీవ ఎన్నిక

**అభినందించిన చైర్మన్ డా. జె.ఎల్. మురళీధర్**



**అనంతపురం అర్బన్,జూలై 23,( రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు నూతన వైస్ చైర్మన్లుగా చింతల భాస్కర్, జంగటిశెట్టి రామాంజినేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం బ్యాంకు పాలకవర్గ సమావేశం నిర్వహించారు.

**నేటి నుంచి ఏడాది పాటు బాధ్యతలు నిర్వహణ :** ఈ సందర్భంగా ముందస్తు నిర్ణయం మేరకు గత ఏడాది కాలంగా వైస్ చైర్మన్లుగా బాధ్యతలు నిర్వహించిన వి.జి. సుబ్రమణ్యం, మాగిశెట్టి చంద్రశేఖర్ తమ పదవులకు రాజీనామా చేశారు. వారి రాజీనామాలను ఆమోదించిన అనంతరం పాలకవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా చింతల భాస్కర్, జంగటిశెట్టి రామాంజినేయులను నూతన వైస్ చైర్మన్లుగా ఎన్నుకున్నారు. వారు నేటి నుంచి ఏడాది పాటు ఆ బాధ్యతలను నిర్వహించనున్నారు. అదేవిధంగా బ్యాంక్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (బీఓఎం) కమిటీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా పాలకవర్గం నుంచి రోళ్ల భాస్కర్‌ను బీఓఎం సభ్యుడిగా ఎన్నుకున్నారు.

**బ్యాంకు అభివృద్ధికి మెరుగైన సేవలు అందించాలి :** ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ డా. జె.ఎల్. మురళీధర్ నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్లు, బీఓఎం సభ్యుడిని అభినందించి సత్కరించారు. బ్యాంకు అభివృద్ధికి సమష్టిగా కృషి చేసి, సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# డోర్ టు డోర్ క్యాంపెనింగ్ గురించి బూత్ లెవెల్ ఏజెంట్స్, మండల కన్వీనర్లతో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియసమీక్ష





**ఆళ్లగడ్డ జులై 23 రిపబ్లిక్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం లోని టి. ఎస్. బ్రదర్స్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 27వ తేదీ నుండి జరుగబోయే డోర్ టు డోర్ క్యాంపెనింగ్ గురించి ఆళ్లగడ్డ తాలూకా లోని బూత్ లెవెల్ ఏజెంట్స్ మరియు మండల కన్వీనర్లతో ప్రిపరేషన్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మన టి డి పి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని అభివృద్ధి పనులు చేశామో ఆ వివరాలన్నీ ప్రతి ఒక్కరూ ఇంటింటికి ప్రతి రోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకూ ప్రతి రోజు కనీసం 30కుటుంబాలను కలిసి వారికీ వివరంగా తెలియజేయాలని. అలాగేతాలూకాలో ఏ సమస్య వున్నా కూడ తన దృష్టికి తీసుకోని రావాలని తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య ను కచ్చితంగా పరిష్కరిస్తానని ఈ డోర్ టు డోర్ కార్యక్రమం ప్రతి ఒక్కరూ దగ్గరుండి చేయాలనీ కార్యకర్తలను కోరారు. ఈ సమావేశం లో అన్ని మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు, మండల కన్వీనర్లు పాల్గొన్నారు

# ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు లోకమాన్య బలగంగాధర తిలక్ మరియు విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలు.

**ఆళ్లగడ్డ జులై 23 రిపబ్లిక్ న్యూస్.** ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధులు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ మరియు విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ ల గారి జయంతి వేడుకలను అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలు పరహత్ నసీన్ మేడమ్ గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఉమామహేశ్వరి దేవి, రమాబాయి, మాధవి లత, సుహాసిని విద్యార్థి బృందంతో కలిసి బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై, బాలగంగాధర్ తిలక్ కి జై, చంద్రశేఖర్ ఆజాది కి జై, వందేమాతరం, జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తితో ఘనమైన




నివాళులర్పించారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ. బాలగంగాధర్ తిలక్ గాంధీజీ కంటే ముందు భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రజాధరణ పొంది లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గా బ్రిటీష్ పరిపాలనను ధిక్కరించిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో అతివాదులుగా పేరుగాంచిన లాల్ బాల్ పాల్ త్రయంలో బాలగంగాధర్ తిలక్ ఒకరు. వీరు బ్రిటిష్ అధికారులచే భారత అశాంతి పితామహుడుగా బ్రిటిష్ వారికి సింహ స్వప్నముగా నిలిచాడు. ఒక రచయితగా పాత్రికేయుడుగా ఉపాధ్యాయుడుగా సంఘసంస్కర్తగా స్వాతంత్ర్య సమరయోధుడుగా ప్రజల గుండెల్లో చిరస్మనీడిగా నిలిచిపోయాడు. బాలగంగాధర్ తిలక్ గారు గణేష్ చతుర్థి పండగలను శివాజీ జయంతులను వంటి ఉత్సవాల ద్వారా సామాన్య ప్రజలను ఐక్యం చేసి భారత స్వాతంత్రంలో పాల్గొనటం చేసిన గొప్ప దేశభక్తుడు. స్వరాజ్యమే నా జన్మ హక్కుని చాటి చెప్పి విదేశీ వస్తువుల బహిష్కరణ హోమ్ రూల్ ఉద్యమాలతో కేసరి పత్రిక వ్యాసాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన తొలి తరం స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు చంద్రశేఖర్ ఆజాద్. ప్రముఖ విప్లవ స్వాతంత్ర్య సమరయోధుడు గొప్ప ధైర్యశాలి గొప్ప దేశభక్తుడు యువతకు స్పూర్తిదాత సాయుధ పోరాటం ద్వారా విప్లవాత్మక ఆలోచనలతో భారత స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని గడగడలాడించి సింహ స్వప్నముగా నిలిచి 24 సంవత్సరాల వయస్సులోనే ప్రాణాలతో బ్రిటిష్ వారికి చిక్క కూడదని ఉద్దేశంతో పోలీసులు చుట్టుముట్టినప్పుడు ముగ్గురి పోలీసులను చంపి చివరి బుల్లెట్టుతో తనకు తానే కాల్చుకొని వీర మరణం పొందిన గొప్ప పరాక్రమవంతుడు గొప్ప దేశభక్తుడు చంద్రశేఖర్ ఆజాద్. అంటూ కొనియాడారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# నీట్ పేపర్ లీకులకు కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి.

**ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం.**

**ఆళ్లగడ్డ జులై 23 రిపబ్లిక్ న్యూస్.**

నీట్ పేపర్ లీకులకు కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి అంటూ కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, కులసంగాలఆధ్వర్యంలో 24వ తేదీ. ఆళ్లగడ్డ పట్టణం లోని నాలుగు రోడ్ల కూడలివద్ద ఉదయం 11గంటలకు భారీ నిరసన కార్యక్రమన్ని నిర్వహిస్తున్నాము. ఈ నిరసన కార్యక్రమం లో మానవతా వాదులు, రాజకీయ నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలనీ బీరువాల బాషా కోరారు. ఈ సందర్బంగా బీరువాల బాషా మాట్లాడుతూ. ప్రజాస్వామ్యం లో నిరసన తెలపటం మన హక్కు. కానీ అలాంటి హక్కును కాల రాస్తూ ఢిల్లీలో విద్యార్థులపై విచక్షణా రహితంగా జరుగుతున్న దాడులను కండిస్తూ. ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. కావున ఆళ్లగడ్డ పట్టణ మరియు పరిసర ప్రాంతాల మానవతావాదులు కులామతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొని విద్యార్థులకు న్యాయం జరిగేలా మన గళాన్ని వినిపిద్దాం అంటూ ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బీరువాల బాషా పిలుపునిచ్చారు

# దేశ ద్రోహులకు అండగా కాంగ్రెస్

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్**

**అనంతలో ఉద్రిక్తత**

**కాంగ్రెస్ కార్యాలయం ముట్టడికి యత్నం**

**పలువురు బిజెపి నేతలు అరెస్ట్**

**అనంతపురం ప్రతినిధి, జూలై 23,( రిపబ్లిక్ న్యూస్):** కాంగ్రెస్ దేశద్రోహులకు అండగా నిలుస్తోందని, రాహుల్ గాంధీ పై బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మొన్న ఢిల్లీలో జరిగిన నీట్ పరీక్షకు సంబంధించిన అంశంపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసనలకు వ్యతిరేకంగా బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఆందోళనల కార్యక్రమాన్ని చేపట్టడంతో గందరగోళంగా మారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం అనంతపురం జిల్లా శాఖ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో తొలుత అనంతపురం రోడ్లుభవనాల శాఖ (ఆర్అండ్‌బీ) కార్యాలయం వద్ద ధర్నా చేపట్టిన పార్టీ నాయకులు, అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించేందుకు భారీ ర్యాలీగా బయలుదేరారు. కాంగ్రెస్ కార్యాలయం వద్దకు చేరుకునేలోపే పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ధర్నా సందర్భంగా బీజేపీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. "కాంగ్రెస్ డౌన్ డౌన్", "రాహుల్ గాంధీ డౌన్ డౌన్", "జిందాబాద్ జిందాబాద్ బీజేపీ", "నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి", "భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేస్తూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట, వాగ్వాదం జరిగి తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. అనంతరం జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని వాహనంలో వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.




**మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి**

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ ఢిల్లీలో నీట్ పరీక్ష అంశాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రాజకీయం చూస్తోందని, విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు. దేశ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తోందని తెలియజేశారు. అందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠ మరింత పెరిగిందన్నారు. 2047 నాటికి "వికసిత్ భారత్" లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆ లక్ష్యాన్ని సాధించకుండా చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు.

**ఎన్ని అడ్డంకులు సృష్టించినా మోడీకే ప్రజల మద్దతు**

దేశ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమేనని, ఆయన నాయకత్వాన్ని దెబ్బతీయడానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఎన్ని ఆరోపణలు చేసినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా దేశ ప్రజలు మోడీ నాయకత్వానికే అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. నీట్ పరీక్షకు సంబంధించి విద్యార్థుల్లో అనవసర గందరగోళం సృష్టించేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని, విద్యార్థుల పేరుతో రాజకీయాలు చేయడం తగదన్నారు. దేశ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం పారదర్శక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యాలయాన్ని








ముట్టడించేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యకర్తలు ముందుకు దూసుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు వర్గాల మధ్య తోపులాట, వాగ్వాదం జరిగిన అనంతరం పరిస్థితిని అదుపులోకి తీసుకున్న పోలీసులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్‌తో పాటు పలువురు నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు సమయంలో కూడా బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు.

# రేపటితో ఎన్యూమరేషన్ దశ ముగింపు..

**ఫారాల సమర్పణకు చివరి అవకాశం**

**డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి -ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 23)** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ దశ శుక్రవారంతో ముగియనుందని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సంకల్‌బాగ్ ప్రాంతంలోని 171 నుంచి 180వ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రగతి, మ్యాపింగ్



ప్రక్రియలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే తమ బూత్ లెవల్ అధికారులను (బీఎల్ఓలు) సంప్రదించి ఫారాలను అందజేయాలని సూచించారు. ఇప్పటికే అందిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ శాతం వందకు వంద డిజిటలైజేషన్ చేయాలని, బీఎల్ఓలు మరియు సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ, ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సూపర్వైజర్లు సుహైల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో-396 రద్దు వరకు పోరాటం

## డాక్యుమెంట్ రైటర్ల ఆందోళనకు వైసీపీ మద్దతు



**గుత్తి, జూలై 23 : (రిపబ్లిక్ న్యూస్)**
డాక్యుమెంట్ రైటర్ల జీవనోపాధిని దెబ్బతీసే జీవో-396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గుత్తి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట గురువారం డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన నిరసనకు వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి మాట్లాడుతూ, జీవో-396 కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది డాక్యుమెంట్ రైటర్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవో వల్ల ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న డాక్యుమెంట్ రైటర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. జీవోను వెంటనే ఉపసంహరించుకుని డాక్యుమెంట్ రైటర్ల హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.డాక్యుమెంట్ రైటర్ల న్యాయమైన డిమాండ్లకు వైఎస్సార్‌సీపీ పూర్తి మద్దతు ఉంటుందని, జీవో-396ను రద్దు చేసే వరకు వారితో కలిసి ప్రతి దశలో పోరాటం కొనసాగిస్తామని నైరుతి రెడ్డి స్పష్టం చేశారు.నిరసనలో పాల్గొన్న డాక్యుమెంట్ రైటర్లు జీవో-396ను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవోను ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, డాక్యుమెంట్ రైటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# తల్లికి వందనం నగదు కోసం బ్యాంకుల ముందు బారులు తీరిన ప్రజలు

## సీఎస్పీ, మీసేవ కేంద్రాల్లో లబ్ధిదారుల రద్దీ



**ఎమ్మిగనూరు, జూలై 24 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
రాష్ట్ర ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడంతో ఎమ్మిగనూరులోని సీఎస్పీ (మినీ బ్యాంకులు), మీసేవ కేంద్రాలు, బ్యాంకుల వద్ద శుక్రవారం ప్రజలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.ఉదయం నుంచే తల్లిదండ్రులు, విద్యార్థులు నగదు డ్రా చేసుకునేందుకు కేంద్రాలకు చేరుకోవడంతో రద్దీ నెలకొంది. పిల్లల విద్యా అవసరాలు, పుస్తకాలు, యూనిఫాంలు, ఫీజులు తదితర ఖర్చుల కోసం డబ్బులు తీసుకుంటున్నామని పలువురు తల్లిదండ్రులు తెలిపారు. మరికొందరు వ్యవసాయ పనులు, కుటుంబ అవసరాలకు ఈ నగదును వినియోగించనున్నట్లు చెప్పారు.
లబ్ధిదారుల రద్దీ కారణంగా కొన్ని కేంద్రాల వద్ద కొంతసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడినా, సిబ్బంది నగదు చెల్లింపులను వేగవంతంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించారు. ప్రభుత్వం విడుదల చేసిన 'తల్లికి వందనం' నిధులు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# అప్పుల భారం.. మద్యం వ్యసనం..

# చివరకు విషాదాంతం

## కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై గడ్డి మందు తాగిన వ్యక్తి

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 23)**
కుటుంబ బాధ్యతలు, అప్పుల భారం, మద్యం వ్యసనం కలిసి ఓ వ్యక్తి ప్రాణాలు తీసిన విషాద ఘటన కర్నూలు జిల్లా బొల్లవరం గ్రామంలో చోటుచేసుకుంది. గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.గ్రామానికి చెందిన బోయ రామాంజనేయులు (56) తన ఇద్దరు కుమార్తెల వివాహాల కోసం చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. అప్పుల ఒత్తిడితో మానసికంగా కుంగిపోయిన ఆయన మద్యానికి బానిసయ్యాడు. ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నప్పటికీ మద్యం సేవించడం మానకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.భార్య రామేశ్వరమ్మ పలుమార్లు మద్యం మానుకోవాలని సూచించినా ఆయనలో మార్పు రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రామాంజనేయులు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే గుర్తించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు చికిత్స అందించినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందాడు. మృతుడి భార్య రామేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రూ.50 లక్షలతో ఉర్దూ మీడియం పాఠశాలకు మౌలిక సదుపాయాలు

## గుంతకల్లో పాఠశాల ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్, జూలై 23 : (రిపబ్లిక్ న్యూస్)**
గుంతకల్ పట్టణంలోని ఎస్‌జేపీ పాఠశాల వెనుక భాగంలో ఏర్పాటు చేసిన మైనార్టీ ఉర్దూ మీడియం పాఠశాలను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ముస్లిం మైనార్టీ సోదరులు, సోదరీమణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముస్లిం మైనార్టీ ప్రతినిధులు ఉర్దూ మీడియం పాఠశాల ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తన చొరవతో సుమారు రూ.50 లక్షల వ్యయంతో పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాల ద్వారా మైనార్టీ



విద్యార్థులు తమ మాతృభాషలో విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని చెప్పారు.
ముస్లిం మైనార్టీ పెద్దలు మాట్లాడుతూ తమ పిల్లలకు ఉర్దూ మీడియం పాఠశాల ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు కోరినా ఫలితం రాలేదని, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



స్పందించి రూ.50 లక్షలతో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ నిర్ణయం వల్ల మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని, వారి భవిష్యత్తుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు, పట్టణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై దాడులు తక్షణమే ఆపాలి

## బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ హెచ్చరిక -రాష్ట్రంలో "అరాచక పాలన" కొనసాగుతోంది

**అనంతపురం క్రైమ్, జూలై 23,( రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో బీసీలు, రైతులు, మహిళలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, వేధింపులు, భూకబ్జాలు, వివక్షను ప్రభుత్వం తక్షణమే ఆపాలని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ హెచ్చరించారు. సంక్షేమ పాలనను అందిస్తోందని చెబుతున్న ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అందులో భాగంగానే బీసీలపై జరుగుతున్న దాడులను నియంత్రించకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గురువారం హెచ్ఎల్సీ కాలనీలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం రాష్ట్ర, జిల్లా బీసీ విభాగం ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

**దుర్మార్గమైన పరిస్థితులు నెలకొనడం దురదృష్టకరం**

ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలు ప్రతి అడుగులోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, టిడిపి నాయకులు రైతుల భూములను దౌర్జన్యంగా లాక్కుంటున్నారని మండిపడ్డారు.విడపనకల్లు మండలానికి చెందిన బీసీ నాయకుడు గోవిందు 21 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఐదు బోర్లు వేయగా, అందులో మూడు బోర్లలో నీరు లభించిందని తెలిపారు. ఎంతో శ్రమించి వ్యవసాయం ప్రారంభించిన సమయంలో స్థానిక టీడీపీ నాయకులు



బోర్లను ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పలుమార్లు జిల్లా కలెక్టర్‌ను కలిసి న్యాయం చేయాలని విన్నవించుకున్నా కూడా ఫలితం లేకపోయిందన్నారు. రైతు కష్టాన్ని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వ్యవసాయం చేయడమే నేరంగా మారిన పరిస్థితులు నెలకొన్నాయని, రాష్ట్రంలో సామాన్య ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని రమేష్ గౌడ్ అన్నారు. మూడు రోజుల క్రితం 75 ఏళ్ల వృద్ధుడు నీటి కుళాయి కనెక్షన్ అడిగితే చెప్పుతో కొట్టి అవమానించారని, దీంతో మనస్తాపం చెందిన ఆయన ఆత్మహత్య చేసుకున్నారన్నారు. వృద్ధులు అని చూడకుండా టిడిపి దుర్మార్గులు వ్యవహరించిన తీరు తనను కలచి వేస్తోందన్నారు. అంతేకాక అంకె నాగేష్, శ్రీకాంత్‌తో పాటు మైనార్టీ వర్గాలకు చెందిన పలువురిపై వరుస దాడులు రాష్ట్రంలో నెలకొనడం దురదృష్టకరమన్నారు.

**బీసీలు ఎదగకుండా హక్కులను కాలరాస్తామంటే సహించం**

గుంటూరులో ఓ మహిళను నడిరోడ్డుపై దాడిచేయడం వంటి వరుస ఘటనలతో రాష్ట్రంలో మహిళల భద్రత ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఉదాహరణ అని అన్నారు. మహిళలు, బలహీన వర్గాల రజక, కురవ, వడ్డెర తదితర బీసీ వర్గాలపై దౌర్జన్యాలు, దాడులు కొనసాగుతున్నాయని, బీసీలను సామాజికంగా, ఆర్థికంగా అణచివేసి అధికార పార్టీ చెప్పుచేతల్లో ఉంచేందుకు కుట్రలు జరుగుతు న్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలు ఎదగకుండా వారి హక్కులను కాల రాస్తామంటే సహించబోమని హెచ్చరించారు.రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న దాడులు, అన్యాయాలు, వేధింపులు ఇదే విధంగా కొనసాగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బాధితుల పక్షాన పార్టీ అండగా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పార్టీ సీఈసీ సభ్యుడు సుగుమంచిపల్లి రంగన్న, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కురుబ దేవేంద్ర, రాష్ట్ర మహిళా విభాగం అధికార ప్రతినిధి టి. కృష్ణవేణి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బోనాల హరికృష్ణ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మాలపాటి శ్రీనివాసులు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కౌడికి గోవిందు, పార్టీ జిల్లా కార్యదర్శి మల్లెల జగదీష్, ఉరవకొండ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జి. సురేష్, జిల్లా మున్సిపల్ విభాగం కార్యదర్శి వడ్డే రామచంద్ర, బీసీ నాయకులు నిమ్మల నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లబ్బే రాఘవ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళల్లో కర్నూలు జిల్లాలో ముమ్మర విజిబుల్ పోలీసింగ్

## నేరాల నియంత్రణతో పాటు రహదారి ప్రమాదాల నివారణకు 'స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమం- ప్రజల సహకారం కోరిన పోలీసులు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 23)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు రాత్రివేళల్లో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు. బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు ప్రధాన రహదారులు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. అలాగే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకున్నారు.రహదారి ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో



'స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా దీర్ఘదూర ప్రయాణాలు చేసే వాహనదారులకు విశ్రాంతి అవసరంపై అవగాహన కల్పిస్తూ, అలసటతో వాహనాలు నడపకుండా జాగ్రత్తలు




సూచిస్తున్నారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే డయల్-112 లేదా డయల్-100కు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ ఖండనీయం

## ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు -జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 23)**
ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దారుణమని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావు భవనం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.విద్యార్థుల సమస్యలను వినాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై పోలీసు బలాన్ని ప్రయోగించడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, నిరసనలు తెలిపే వారిని కేసులతో, లాఠీలతో భయపెట్టడం సరైన విధానం కాదన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు అని, వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం




పోలీసుల ద్వారా అణచివేత చర్యలకు దిగడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనమని విమర్శించారు.రాజ్యాంగం కల్పించిన శాంతియుత నిరసన హక్కును కాలరాయడం రాజ్యాంగ విరుద్ధమని షేక్ ఖాజా హుస్సేన్ అన్నారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జ్‌కు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా, నగర, మండల నాయకులు మాట్లాడుతూ విద్యార్థులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.
కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాద్రి భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్, కార్యదర్శి వశీ భాష, ఐఎన్‌టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మైనారిటీ సెల్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ హై తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్‌కు సహకరించండి: ఎస్ఎఫ్ఐ

**అనంతపురం/గుత్తి, జూలై 23: (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలని కోరుతూ గుత్తి పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలను ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీచార్జ్



చేయడంతో పలువురు విద్యార్థులు గాయపడినట్లు ఆరోపించారు. విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని కోరుతూ ఈ ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు.బంద్‌ను విజయవంతం చేయడానికి అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు విజయ్‌తో పాటు చంద్రశేఖర్, వంశీ, ధన, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్

శుక్రవారం 24 జులై 2026

# ముఖ్యమంత్రి పర్యటనకు ఆస్పరి సిద్ధం

**. ఏర్పాట్లపై కలెక్టర్ సిరి క్షేత్రస్థాయి సమీక్ష -జూలై 25న 'సంజీవని' ప్రారంభోత్సవం**

**హెలిప్యాడ్, సభా వేదిక, పీహెచ్‌సీ, పార్కింగ్ ఏర్పాట్ల పరిశీలన శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 23)**

ఈ నెల 25వ తేదీన ఆస్పరి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభం కానున్న 'సంజీవని' కార్యక్రమం విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

ఆస్పరి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, బహిరంగ సభా ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, సీఎంవో కార్యాలయ అధికారులతో కలిసి కార్యక్రమ నిర్వహణ, భద్రతా చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'సంజీవని' కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోగి ఆసుపత్రికి వచ్చిన క్షణం నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ప్రతి దశను పారదర్శకంగా, వేగవంతంగా, సౌకర్యవంతంగా నిర్వహించే విధంగా ప్రత్యేక కార్యాచరణ





రూపొందించినట్లు వెల్లడించారు. నమోదు, వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు, ల్యాబ్ సేవలు, ఫార్మసీ, కౌన్సెలింగ్ తదితర సమగ్ర వైద్య సేవలు ఒకే వేదికపై అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రసూతి సేవలు, గర్భిణీల సంరక్షణ, వ్యాక్సినేషన్, కుటుంబ సంక్షేమ సేవల కోసం స్పష్టమైన సూచిక బోర్డులు, మార్గదర్శకాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు ప్రతి ఏర్పాటును అత్యున్నత ప్రమాణాలతో చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, నిరంతరాయ విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్, కమ్యూనికేషన్ వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లు, దిశానిర్దేశక బోర్డులు వంటి అన్ని అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ కామేశ్వర ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, డీపీవో భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# శరవేగంగా "పరిటాల రవీంద్ర" సాగునీటి పథకం పనులు

**పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ఏడాదిలోగా కాలువ ద్వారా పేరూరుకు నీరు అందిస్తాం**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**గత ప్రభుత్వ పాపం వలనే ఇంత ఆలస్యమైంది**

**అనంతపురం / రాప్తాడు, జూలై 23,(రిపబ్లిక్ న్యూస్):**

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టు వరకు నిర్మిస్తున్న పరిటాల రవీంద్ర సాగునీటి పథకం పనులు శరవేగంగా సాగుతున్నాయి. రామగిరి మండలం దుబ్బార్లపల్లి సమీపంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కాలువ పనులను పరిశీలించారు. రామగిరి – పేరూరు డబల్ రోడ్డు బ్రిడ్జి కిలోమీటర్ 50.075 వద్ద, ఎగువపల్లి – పేరూరు సోలార్ సింగల్ రోడ్డు కిలోమీటర్ 50.925 వద్ద, మక్కినవారిపల్లి సమీపంలో పేరూరు – గరిమేకలపల్లి డబల్ రోడ్డు కిలోమీటర్ 52.910 వద్ద జరుగుతున్న నూతన బ్రిడ్జిల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు ఉన్నారు. పనులు ఎంత వరకు వచ్చాయి, నాణ్యత ఎలా ఉందన్న విషయాలను ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు.

**భూమిలిచ్చిన రైతులకు గత ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ ప్రాంతంలో సాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో జీడిపల్లి నుంచి పేరూరు



ప్రాజెక్టుకు నీరందించాలని రూ. 804కోట్లతో పనులు మొదలు పెట్టామన్నారు. రైతులు కూడా భూములు ఇచ్చారని.. కొంత వరకు పనులు జరిగాయన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అడుగు కూడా పని చేయలేదన్నారు. భూమిలిచ్చిన రైతులకు కూడా పరిహారం ఇవ్వలేదన్నారు.

**నీరు వచ్చేందుకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తాం**

భూగర్భజలాలు కూడా పూర్తిగా అడుగంటాయన్నారు. వారు చేసిన పాపం వలనే ఇంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అయితే మళ్లీ అధికారంలోకి రాగానే పనులు పునఃప్రారంభించామన్నారు. ప్రస్తుతం పనులు చాలా వేగంగా జరుగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్లు డబ్బు విషయం కూడా లెక్క చేయకుండా పనులు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఏడాది లోగా పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు చెప్పడం సంతోషంగా ఉందన్నారు. చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నా.. నీరు వచ్చేందుకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారన్నారు. దీనిపై అనునిత్యం పర్యవేక్షణ చేయాలని అధికారులకు



సూచించారు. ఇటీవల హంద్రీనీవా కాలువ పై పర్యటించిన వైసీపీ నాయకులు ఈ పనులు పరిశీలించి ఉంటే బాగుండేదన్నారు. వారు ప్రభుత్వంలో ఏం చేశారు.. ఇప్పుడు ఏం చేస్తున్నారన్నది అర్థమయ్యేదని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# రాగ మయూరి లోవారాహి అమ్మవారికి నవరాత్రుల పూజలు

**పంతంగి శ్రీలక్ష్మి నారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడింది**

**దాతల సహకారం భక్తుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది**

**కల్లూరు ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**

శ్రీ పంతంగి లక్ష్మీనారాయణ శర్మ ఆధ్వర్యంలో వారాహి అమ్మవారికి నవరాత్రులు తొమ్మిది రోజులు పూజా కార్యక్రమం నిర్వహించారు,

కర్నూలులోని రాగ మాయూరి గ్రీన్‌లాండ్స్‌లో నిర్వహించిన వారాహి అమ్మవారి నవరాత్రులు, శతచండి యాగ మహోత్సవాలు పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ప్రతి ఏడాది దేవీ నవరాత్రులు, వారాహి నవరాత్రులు, మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆగస్టు 15 నుంచి 19 వరకు ద్వాదశ జ్యోతిర్లింగ సహిత చిదానందేశ్వర స్వామి



మహాలింగ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు., వారాహి అమ్మవారు నవరాత్రులు తొమ్మిది రోజులు ప్రతిరోజు ఒక్కొక్క రోజు ఒక పూజ తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పూజ అమ్మవారికి నిర్వహించారు, హోమము ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం వచ్చిన భక్తులకు ప్రతి ఒక్కరికి తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు రావడం జరిగింది ఈ తొమ్మిది రోజులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు, ప్రతి ఒక భక్తులకు అమ్మవారు అనుగ్రహం ఉంటుందని చెప్పారు, ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి దాతలకు సహకరించిన ప్రతి ఒక్క భక్తులకు అమ్మవారి దీవెనలు ఉంటాయని శ్రీ పంతంగి లక్ష్మీనారాయణ శర్మ అన్నారు, అమ్మవారు దీనులు ఎప్పుడు మనపై మన పిల్లలపై ఎప్పుడు అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని చెప్పారు, ఈ తొమ్మిది రోజులు సహకరించిన దాతలకు భక్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపిన శ్రీ పంతంగి లక్ష్మీనారాయణ శర్మ వారాహి అమ్మవారి కృప ఎల్లప్పుడూ మనపై ఉంటుంది

# అంగన్‌వాడీ సిబ్బంది కి స్టవ్‌లు, వంట సామగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**ఎమ్మిగనూరు, జూలై 23 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**

ఎమ్మిగనూరులోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తలకు నూతన ఇండక్షన్ స్టవ్‌లు, వంట సామగ్రి పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పరిశుభ్రమైన, సురక్షితమైన, నాణ్యమైన ఆహారం సిద్ధం చేసేందుకు ఉపయోగపడే ఇండక్షన్ స్టవ్‌లు, వంట పాత్రలు, ఇతర వంట సామగ్రిని కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లులు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, బాలల సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వారి సేవలను గుర్తించిన కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

ప్రభుత్వం గ్రాట్యుటీ అమలు చేయడంతో పాటు కార్యకర్తలకు పలు సంక్షేమ చర్యలను అందుబాటులోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అంగన్‌వాడీ కార్యకర్తల సంక్షేమం, పని పరిస్థితుల మెరుగుదల కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, టీడీపీ ఎమ్మిగనూరు పరిశీలకులు ముని శేఖర్ రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షురాలుని మర్యాదపూర్వకంగా కలిసిన మాచాని సోమనాథ్

**ఎమ్మిగనూరు, జూలై 23 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



ఆదోని పట్టణంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 25న ఆస్పరి మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న కార్యక్రమం నేపథ్యంలో, మాచాని సోమనాథ్ ఆమెను కలిసి కార్యక్రమ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా తన స్వగ్రామంలో గుడిసె కృష్ణమ్మకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సాదరంగా సత్కరించారు. రానున్న ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## రిజిస్ట్రార్‌గా సీనియర్ ఆచార్యుని నియమించాలి

**ఎస్కేయూ వీసీకి వైఎస్సార్ విద్యార్థి విభాగం వినతి**

**అనంతపురం ఎస్ కే యు, జూలై 23,(రిపబ్లిక్ న్యూస్):**



శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఎస్కేయూ) రిజిస్ట్రార్ పదవిని అనుభవజ్ఞులైన సీనియర్ ఆచార్యుడికి కేటాయించాలని వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఉపకులపతి ఆచార్య ఎన్‌వీఆర్ జ్యోతికుమార్ కు వినతిపత్రం అందజేశారు.

**రాజకీయ సిఫార్సుతో రిజిస్ట్రార్ నియామకం:** ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ రిజిస్ట్రార్ పదవి విశ్వవిద్యాలయ పరిపాలనలో అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. పరిపాలనా వ్యవహారాలు రిజిస్ట్రార్ ఆధ్వర్యంలోనే సాగుతాయని, ఉపకులపతికి అవసరమైన సమాచారాన్ని సమర్థంగా అందించేందుకు అనుభవం కలిగిన సీనియర్ ఆచార్యుడు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రార్ గతంలో రాజకీయ నాయకుల సిఫార్సులతో నియమితులయ్యారని తెలియజేశారు. ప్రస్తుతం పూర్తిస్థాయి ఉపకులపతి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో అయినా సీనియర్, అనుభవజ్ఞులైన ఆచార్యుడిని రిజిస్ట్రార్‌గా నియమించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైఎస్సార్ విద్యార్థి నాయకులు పి. హేమంత్‌కుమార్, శివ, అఖిల్, గౌతమ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాచాని సోమనాథ్

**ఎమ్మిగనూరు, జూలై 23 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఏనుగుబాల గ్రామంలో ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందిన దళిత యువకుడు సింగనేటి ఆనంద్ కుమార్ కుటుంబ సభ్యులను రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ గురువారం వారి స్వగ్రామంలో పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన ఆయన, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల విజయోత్సవ ప్రచారంపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, జూలై 23 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** ఎమ్మిగనూరులోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన "ఎన్డీఏ ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవం" ఇంటింటికీ ప్రచార కార్యక్రమంపై ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మండల, పట్టణ కమిటీలు, క్లస్టర్ కన్వీనర్లు, పార్టీ నాయకులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, MyTDP యాప్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రతి ఇంటిని సందర్శించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి బూత్, యూనిట్, క్లస్టర్ కన్వీనర్‌తో పాటు గ్రామ, వార్డు కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా, దీపం2, స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సీఎంఆర్ఎఫ్, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాల గురించి ప్రతి లబ్ధిదారునికి వివరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలతో మరింత బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో టీడీపీ ఎమ్మిగనూరు పరిశీలకులు ముని శేఖర్ రెడ్డి, మండల, పట్టణ కమిటీ సభ్యులు, క్లస్టర్ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్డీవో కె. అరుణ దేవిని కలిసిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు, జూలై 23 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**



ఇటీవల ఆదోని రెవెన్యూ డివిజన్ అధికారిగా (ఆర్డీవో) బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కె. అరుణ దేవి గురువారం ఎమ్మిగనూరులోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన బాధ్యతలు చేపట్టిన ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలు, భూ వివాదాల పరిష్కారం, ప్రజలకు వేగవంతమైన సేవల అందజేత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందిస్తూ రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల అమలులో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాల తహసీల్దార్లు (ఎంఆర్‌ఓలు), స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఘనస్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల,తల్లెం భరత్ కుమార్ రెడ్డి.





**రైల్వే కోడూరు జూలై 23 రిపబ్లిక్ న్యూస్.**
మాజీ మంత్రి వైఎస్సార్సిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మాజీ ఎమ్మెల్యే, రైల్వే కోడూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ కొరముట్ల శ్రీనివాసులు, వైసిపి రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు, డిఆర్యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి గురువారం ఘనస్వాగతం పలికారు, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండల ఎంపీపీ, వైఎస్సార్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు ముద్ద బాబుల్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రైల్వే కోడూరు పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయనకు గజమాలతో బ్రహ్మాండమైన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ మందల నాగేంద్ర, మందల శివయ్య, మాజీ సర్పంచ్ శివయ్య, యనమల రత్తయ్య, గునిశెట్టి రమేష్, ఆంజనేయులు ,బొంపల్లి నాగరాజా, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కొప్పల శంకరయ్య, డివి రమణ, దామర్ల సిద్ధయ్య, సుబ్బరాయుడు శంకరయ్య చంద్రశేఖర్ ముని వెంకటరమణ పాల్గొని స్వాగతం పలికారు. అనంతరం భరత కుమార్ రెడ్డి ముగుస్తున్న సర్ ప్రోగ్రాం పై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో చర్చించినట్లు తెలియజేశారు.

# ప్రశ్నిస్తే దుర్భాషలా?

## మంగంపేట ఏపీఎండిసిలో మహిళ పై వేధింపులు.

## ఉద్యోగం నుండి తొలగిస్తానని బెదిరింపులు.





**రైల్వే కోడూరు జూలై 23 రిపబ్లిక్ న్యూస్.**
నేటి సమాజంలో ప్రతినిత్యం ఏదో ఒక చోట మహిళల పట్ల దాడులు, మరియు వేధింపులు,ర్యాగింగ్లు చేయడం పరిపాటిగా మారిపోయింది.. కానీ వాటికి పులిస్టాప్ పెట్టే రోజులు ఉన్నప్పటికీ ఏదో ఒకచోట విధులు నిర్వహించే చోట వివిధ శాఖల్లో మహిళాలపై వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా అవి పేపర్ ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని. పలువురు మహిళ నాయకురాళ్లు ఆరోపిస్తున్నారు కొన్నిచోట్ల బయటికి చెప్పుకుంటారు మరికొన్నిచోట్ల గోప్యాంగా ఉంచుకుంటూనే ఉంటారని సమాచారం. ఇదిలా ఉంటే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట ఏపీఎండిసి సంస్థ లో గతంలో కూడా కొంతమంది విధి నిర్వహణలోఉన్న మహిళాపై వేధింపులు కొనసాగించినప్పటికీ అవి క్రమశిక్షణ చర్యలు కింద తూతూ మంత్రంగా పక్కకు తోశారు కానీ ప్రస్తుతం విధి నిర్వహణలో భాగంగా ఓ మహిళపై ఆ ప్రాజెక్టు ప్రధాన అధికారి, ఓ మహిళను వేధిస్తూ మరి కొంతమందిని ఆసరాగా తీసుకొని కార్మిక నాయకులను అలాగే అధికారులను అడ్డుపెట్టుకొని ఆ మహిళలపై దుర్భాషలాడుతూ ఉద్యోగం నుంచి శాశ్వతంగా తీసివేస్తానంటూ బెదిరిస్తున్నారని ఓ మహిళ ఉద్యోగిని ఆవేదన వ్యక్తం చేసింది అంతేకాకుండా ఆ కుటుంబ సభ్యులు కూడా ఏపీఎండిసిలో కొంతమంది అధికారులు తీరు మారాలని వారి వల్ల ఉద్యోగాలు మహిళలు చేయలేకపోతున్నట్లు పలు ఆరోపణలు అభియోగాలు లేకపోలేదు. మహిళ పట్ల తప్పుడు ఆరోపణలతో నీవు నా పట్ల పలు ఆరోపణలు చేశావని అలా ఎందుకు చేసావు అంటూ అధికారి పదిమందిని పిలిచి అందరి ముందర మందలించడం ఎంతవరకు సబబు అని సాటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు కొంతమంది నివురు కప్పిన నిప్పుల పైకి తప్పకుండా కుమిలిపోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమాచారం నియోజకవర్గ ఇన్చార్జి దృష్టి కూడా వెళ్లినట్లు సమాచారం గతంలో కూడా ఆ సంస్థలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు వల్ల చాలా చెడ్డ పేరు వచ్చిందని పలువురు చర్చించుకుంటున్నారు ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా అధికారులు తీరు మారాలని పలువురు మహిళా సంఘాల నాయకులు కూటమి నాయకులు ఏపీఎండి సీ పై అధికారులను కోరుతున్నారు

# విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

## డిసిసి వై.మధు సూధన్ రెడ్డి హెచ్చరిక







**అనంతపురం ప్రతినిధి, జూలై 23, (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని వై.మధు సూధన్ రెడ్డి డిసిసి జిల్లా అధ్యక్షుడు హెచ్చరించారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఓబీసీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు శౌంఠి నాగరాజు, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ కు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా, నగర అధ్యక్షులను ప్రత్యేకంగా పార్టీ శ్రేణులు సత్కరించారు.

**రాహుల్ గాంధీ అరెస్ట్ కు నిరసనగా పెద్ద ఎత్తున నిరసన**

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన నూతన అధ్యక్షులకు అభినందనలు తెలియజేస్తూ ఓబీసీ విభాగం బలోపేతం చేయడం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా డిసిసి జిల్లా అధ్యక్షుడు వై.మధు సూధన్ ఆధ్వర్యంలో గుంతకల్లు బిజెపి పార్టీని వీడి మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి రాహుల్ గాంధీ అరెస్ట్ కు నిరసనగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇతర కాంగ్రెస్ జాతీయ నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరును, లాఠీ చార్జ్ను ఖండిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలో భాగంగా ఏఐసీసీ, ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు శౌంఠి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు దాదా గాంధీ, ఓబీసీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల బొజ్జప్ప, గిరిజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఈరన్న, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మల్లయ్య హాజరయ్యారు.

**బిజెపి దాడి చేస్తే తిరిగి అదే స్థాయిలో దాడులకు పాల్పడతాం**

ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు ఇమామ్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్తో, యువతకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకుల అరెస్ట్లకు వ్యతిరేకంగా ఈ ఆందోళనలు చేపట్టినట్లు ఇమామ్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పరీక్షా పత్రాల లీకేజీ, దానికి సంబంధించిన పరిణామాలపై విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం, పోలీసులు వారి పై క్రూరంగా వ్యవహరిస్తారా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల పై బిజెపి దాడి చేస్తే తిరిగి అదే స్థాయిలో దాడులకు పాల్పడతామని హెచ్చరించారు. జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగిన 'ఛలో పార్లమెంట్' ఆందోళన సమయంలో పోలీసులు బలప్రయోగం చేయడం, లాఠీచార్జ్ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ అగ్రనేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ .. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆలం నవాజ్, బ్యాళ్ల శివ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నబీ రసూల్, గోపాల్, కేకేసి అబ్బాస్, చంద్ర, బెలుగుప్ప రమేష్, పోలక్క, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహా రెడ్డి, ముజమ్మిల్, ఎస్.యం.భాష, ఇర్షాద్ బాబా, దాదు, చేతన్, చరణ్, సుధాకర్, కునుతురు షఫీ, రాయదుర్గం వసంత్ గౌడ్, మహబూబ్ భాష, రఫీ, తదితరుకు పాల్గొన్నారు.

# బంద్ కు సంపూర్ణ మద్దతు

## జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి



**అనంతపురం ప్రతినిధి, జూలై 23,(రిపబ్లిక్ న్యూస్):**
నీట్ పరీక్ష పత్రాల లీకేజ్ వ్యతిరేకంగా తలపెట్టిన బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి తెలిపారు.గురువారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 24న విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయడానికి ప్రత్యక్షంగా కుల,ప్రజా సంఘాలు పాల్గొంటున్నాయన్నారు. నీట్ పరీక్ష పత్రాలు లీకేజ్ దేశవ్యాప్తంగా నిరసన ఆందోళనలు జరుగుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.ఇప్పటికే ఢిల్లీ జంతర్ మంతర్ లో పర్యావరణవేత్త సామాజిక ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్ 21 రోజు ఆమరణ దీక్ష చేస్తే పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి దీక్షను భగ్నం చేశారని అయినప్పటికీ ఉద్యమం ఆగలేదని సీజేపి అధినేత అభిజిత్ దీప్కే దీక్షకు దిగడంతో ఉద్యమం మరింత ఉపందుకుందన్నారు. నీట్ పరీక్ష పత్రాలు లీకేజ్ తో విద్యార్థుల జీవితాలు బగ్గిపాలు అయ్యాయని ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి,యువతపై డిల్లీ పోలీసులు లాఠీ ఛార్జ్,టీయార్ గ్యాస్, వాటర్ కెన్ ల దాడులు చేసి గాయపర్చడం అన్యాయమన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ నగర కార్యదర్శి దావీద్, నాగభూషణ.అంబేద్కర్ యువజన సంఘం తిమ్మరాజు, మురళి,దళిత హక్కుల సంఘం కుళ్ళాయప్ప,జేఏసీ నేతలు రామాంజనేయులు,రామక్రిష్ణ,ఉదయ్,రమణ, వన్నూరు స్వామి పాల్గొన్నారు.

# కేబినేట్ భేటీలో మంత్రులకు సిఎం చంద్రబాబు క్లాస్



**అమరావతి,జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):**
గొడ్డలి పార్టీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మంత్రులకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. క్యాబినెట్ భేటీలో అజెండా అంశాలు ముగిశాక తాజా పరిస్థితులపై ఆయన మాట్లాడారు. మెగా డీఎస్సీని ఢిల్లీ ఆందోళనలతో ముడిపెట్టడానికి వైకాపా ప్రయత్నిస్తోందని సీఎం దృష్టికి మంత్రులు తీసుకెళ్లారు. వివాదాలు సృష్టించడమే గొడ్డలి పార్టీ నైజమని చంద్రబాబు మండిపడ్డారు. అనంతరం మరికొన్ని అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో ఇన్ఛార్జ్ మంత్రి, కలెక్టర్ కలిసి పనిచేస్తే మెజారిటీ సమస్యలు పరిష్కారమవుతాయని చంద్రబాబు అన్నారు. మంగళగిరిలో ఇళ్ల పట్టాల పంపిణీకి మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని కొనియాడారు. ప్రతి లబ్దిదారుడికి స్వయంగా ఇళ్ల పట్టా ఇచ్చారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అన్ని చోట్లా సమన్వయంతో ఈ తరహా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శాఖాపరంగా ఉన్న సమస్యల పరిష్కారానికి మంత్రులే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయాలపై మంత్రులు ప్రెస్మీట్లు పెట్టి చేతులు దులుపుకొన్నారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే విషయంలో వెనుకబడ్డారన్నారు. పలాసలో రోడ్డు ప్రమాద ఘటన, తిరుపతిలో ఆంజనేయస్వామి విగ్రహం చోరీ నిందితుల్ని సీసీ టీవీ ఫుటేజ్ల ద్వారా పట్టించిన తీరును మంత్రులకు సీఎం వివరించారు. ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో ఈసారి క్లిష్ట పరిస్థితులు రావొచ్చని సీఎం అన్నారు. తాగునీటికి తీవ్ర సమస్య ఎదురు కావొచ్చని చెప్పారు. ఈ పరిస్థితుల్లో కృష్ణా, గుంటూరు డెల్టాలో వరిసాగు చేయకుండా రైతులను మంత్రులు చైతన్యపరచాలన్నారు. వర్షాభావ పరిస్థితులపై రైతులకు అర్థమయ్యేలా వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గోదావరి-బనకచర్ల అనుసంధానానికి కేంద్రం సహకారం ఉంటుందని వివరించారు. త్వరలోనే మదనపల్లెలో ఉద్యాన హబ్ను ప్రారంభిస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. ఆగస్ట్ మొదటి వారంలో ఉత్తరాంధ్రలో భోగాపురం ఎయిర్పోర్టు ప్రారంభోత్సవం.. చివరి వారంలో రాయలసీమలో ఉద్యాన హబ్ ప్రారంభం ఉంటుందన్నారు. భోగాపురం ఎయిర్పోర్టుతో ఉత్తరాంధ్ర ఆశలకు రెక్కలు కల్పించామని.. ఇక ఆ ప్రాంతంలో వెనుకబాటుతనం ఉండరాదన్నారు. రెండో త్రైమాసికంలో అడుగుపెట్టినందున శాఖల వారీగా సమీక్షలు చేసుకోవాలని మంత్రులకు సీఎం సూచించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై దృష్టిసారించాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 3,120 పోస్టుల భర్తీకి సంబంధించి కేబినెట్ ఆమోదం కోసం వచ్చిన ప్రతిపాదనను మరోసారి అధ్యయనం చేయాలని ఆదేశించారు. అవసరమైన ఉద్యోగాలు కోసం మరోసారి అధ్యయనం చేసి ప్రతిపాదనలు పంపాలని కోరారు. మంత్రులు తమ శాఖల పనితీరుపై మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు. చాలా అంశాల్లో మంత్రులు వెనుకబడిపోతున్నారని సీఎం అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించిన తర్వాత, ఆ అంశంపై ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు వివరించాలని ఆదేశించారు. జిల్లా ఇన్ఛార్జి మంత్రి, కలెక్టర్ కలిసి పనిచేస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఇద్దరూ కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలిలో ఆమోదం పొందిన ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో సమీక్షించాలని సీఎం ఆదేశించారు. అలాగే ప్లానింగ్ బోర్డు సమావేశాలను తరచూ నిర్వహిస్తూ, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు చేయాలని సూచించారు. 'మీ శాఖల్లో ఉన్న సమస్యలను మీరే పరిష్కరించే విధంగా చొరవ చూపాలి. రెండేళ్ల ప్రభుత్వ విజయాలపై మంత్రులు మీడియా సమావేశాలు నిర్వహించినప్పటికీ, వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లలేకపోయారు' అని చెప్పుకొచ్చారు. పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడికి సంబంధించిన ఘటన, తిరుపతిలో ఆంజనేయస్వామి విగ్రహం చోరీ కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా నిందితులు దొరికిపోయారని ముఖ్యమంత్రి చెప్పారు. డీఎస్సీ పరీక్షల అంశంలో ప్రతిపక్షం చేసిన ఆరోపణలను ప్రజలు నమ్మలేదని, కోర్టులోనూ వారికి అనుకూల ఫలితం రాలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశాన్ని ఢిల్లీలో జరిగిన నీట్ ఉద్యమంతో ముడిపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇలాంటి అంశాల్లో మంత్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# రాయికల్ పట్టణంలో జగన్నాథ రథయాత్ర లో అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు భక్తులు

**----జగన్నాథ రథయాత్రకు పూజలు చేసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కట్కాంరవీందర్**

**రాయికల్ మండలం జూలై,23( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ ఇస్కాన్ రథయాత్ర అద్భుతమైన వార్షిక మహోత్సవ జగన్నాథ స్వామి, బలదేవ, మరియు దేవి సుభద్ర. హరే కృష్ణ మహామంత్రాన్ని జపిస్తూ, భక్తి భజనలు పాడుతూ, కీర్తనలలో, ఎంతో శోభయానంగా పాల్గొంటూ అందంగా అలంకరించిన రథాన్ని వీధుల గుండా లాగేందుకు భక్తులు తరలివచ్చారు అంగడి బజార్ నుండి ఇటిక్యాల ఎక్స్ రోడ్, గాంధి చౌక్, పటేల్విగ్రహం ద్వారా మార్కెండాఖ్యీకల్యాణమండపం చేరుకొని జగన్నాథుని దివ్య కరుణకు ప్రతీకగా, నేపథ్యం లేకుండా, ప్రసాద వితరణతో ముగిసిశీది, విశ్వాసం, ఐక్యత, భక్తి, ఆధ్యాత్మిక ఆనందం యొక్క సందేశాన్ని వ్యాప్తి చేస్తుంది అని పలువురు వక్తలు అన్నారు పట్టణమును రోడ్డు ఇరువైపు లో ఉన్న భక్తులు పూజలు చేసారు ఈ కార్యక్రమానికి రాయికల్ పట్టణ మున్సిపల్ చైర్మన్ కట్కాం రవీందర్ కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్ పుర్రె శ్రీధర్ , రాయికల్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు



గన్నవరం ప్రభాకర్ రాయికల్ పట్టణ ప్రముకులు అంతర్జాతీయ మానవా హక్కుల సంఘ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి, డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, రాయికల్ పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, మ్యాకల రమేష్,సురకంటే రాజ రెడ్డి, వెంకట్రామన మెడికల్ అధినేతలు బుడికే గంగన్న రాజశేఖర్,సుంకే బుమయ్య,సుంకె శంకర్ మహిళలు పురుషులు పెద్ద ఎత్తున హాజరై జగన్నాథ యాత్రలో పాల్గొన్నారు




# జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో మందులు ఇవ్వడానికి సిబ్బంది లేని దుస్థితి

**ఆందోల్ ప్రతినిధి జులై 23 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ మండలం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి లో పేసెంట్ లకు మందు గోళీలు సిరబ్ లు ఇచ్చే సిబ్బంది డాక్టర్ లు నర్స్ లు సమయానికి లేక ఆసుపత్రి కి వచ్చిన పేసెంట్ లు ఇబ్బంది పడుతున్నారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారి సొంత నియోజకవర్గశీ లోనే ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎలా ఉంటుందో అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. మంత్రి గారు జిల్లా కలెక్టర్ గారు పలు మార్లు తనిఖీలు చేసిన న హాస్పిటల్ సిబ్బంది తీరు మారడం లేదు సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాల్సింది గా ప్రజలు కోరుకుంటున్నారు రాష్ట్రానికి ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ తన సొంత నియోజకవర్గమైన జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 9 గంటల సమయం అవుతున్న ఓపి సెంటర్లో మందులు సిరప్ లో ఇవ్వడానికి కనీసం సిబ్బంది లేని దుస్థితి జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్నది దీనిపై వెంటనే ఆరోగ్య శాఖ మంత్రి స్పందించి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సాయన్న సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజలు విజ్ఞప్తి చేయడం జరిగింది




# రోడ్డును ఆనుకొని ఉన్న నూతిని పూడ్చడానికి ముందుకొచ్చిన ఏలేటి రాజేందర్ రెడ్డి - గ్రామస్తులు హర్షం

**రాయికల్ మండలం జులై,23( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపల్లి రొడ్డాం దగ్గర రోడ్డుకు అనుకోని ఉన్న పాత నూతిని ఏలేటి రాజేందర్ స్వచ్ఛందంగా కూల్చడానికి ముందుకు వచ్చారు. ఈరోజు అట్టి పొలానికి కొత్త నూతి నీ రోడ్ కు దూరంగా నిర్మించడానికి శ్రీకారం చుట్టిన్నారు!




# 2 లక్షల 50 వేల ఎల్ఓసిని శ్రీరామనాగర్కు చెందిన కొంపెల్లి జానయ్యకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్ మండలం జులై,23 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన కొంపెల్లి జానయ్య తలలో కణతి ఏర్పడి బాధపడుతూ ఉండగా స్థానిక సర్పంచ్ తాళ్లపల్లి రాధిక శ్రీరామ్ గౌడ్ జానయ్య ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొంపెల్లి జానయ్య చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేపించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జానయ్యకు అందజేశారు.ఎల్ వో సి మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే కి జానయ్య వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# రాయికల్ మండలంలో ఐదు గ్రామాలలో భూమి రి సర్వే ప్రజల సహకరించాలని మండల తాసిల్దార్ నాగార్జున

**రాయికల్ మండలం జులై,23( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా లో రాయికల్ మండలంలో భూ సర్వే రి సర్వే కోసం ధావన్ పెల్లి, చింతలూరు, వీరాపూర్, ఆలూరు, ఉప్పమడిగే గ్రామాలను ఎంపిక చేసినట్టు తాసిల్దార్ నాగార్జున తెలిపారు భూ సర్వే ప్రక్రియను విజయవంతశీ చేసేందుకు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని రైతులను కోరారు భూములకు సంబంధించిన అన్ని పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు ఇప్పుడికే ఐదు గ్రామ సభల ద్వారా అవగాహన కల్పించామని పేర్కొన్నారు



# జొన్నగిరి గోల్డ్ మైన్ ఇకపై 'స్వర్ణగిరి గోల్డ్ మైన్'.

**..దేశంలో స్వాతంత్ర్యం తర్వాత ఏర్పాటైన తొలి ప్రైవేట్ బంగారు గనికి కొత్త గుర్తింపు.**

**..కర్నూలు జిల్లా బంగారు గనికి అధికారికంగా పేరు మార్చిన రాష్ట్ర ప్రభుత్వం.**

**అమరావతి, జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లాలోని జొన్నగిరి గోల్డ్ మైన్ పేరును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా లి'స్వర్ణగిరి గోల్డ్ మైన్'లిగా మార్చింది. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రైవేట్ రంగంలో ఏర్పాటైన తొలి బంగారు గనిగా గుర్తింపు పొందిన ఈ గని భవిష్యత్తులో దేశంలోనే ప్రముఖ బంగారం ఉత్పత్తి కేంద్రంగా ఎదిగే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పరిధిలోని పగిడిరాయి, జొన్నగిరి, ఎర్రగుడి గ్రామాల సరిహద్దుల్లో ఈ బంగారు గని విస్తరించి ఉంది. మొత్తం 597.820 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ గనిలో ప్రధానంగా బంగారాన్ని వెలికితీస్తున్నారు. దీంతో పాటు వెండి, రాగి, సీసం, జింక్ వంటి ఇతర ఖనిజాలను కూడా తవ్వుతున్నారు.
బంగారం వెలికితీత కోసం జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ప్రభుత్వం 30 సంవత్సరాల మైనింగ్ లీజును మంజూరు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఏడాది జూన్‌లో గనిని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన ప్రాసెసింగ్ ప్లాంట్‌లో వాణిజ్య బంగారం ఉత్పత్తిని లాంఛనంగా ప్రారంభించారు.స్వాతంత్ర్యం తర్వాత దేశంలో ప్రైవేట్ రంగంలో ఏర్పాటైన తొలి బంగారు గని కావడంతో దీనికి ఉన్న జాతీయ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని 'స్వర్ణగిరి' అనే పేరు పెట్టారు. 'స్వర్ణం' అంటే బంగారం, 'గిరి' అంటే కొండ అని అర్థం. ఈ ప్రాంతంలో బంగారం లభించే కొండలు ఉండటంతో ఈ పేరు పెట్టారు. అంతేకాకుండా పురాతన కాలం నుంచే ఈ ప్రాంతంలో బంగారం వెలికితీసిన చారిత్రక నేపథ్యం కూడా ఈ పేరుకు ప్రత్యేకతను ఇస్తోంది.జొన్నగిరి ప్రాంతానికి సుదీర్ఘమైన ఖనిజ చరిత్ర ఉంది. ఇది ఈస్టర్న్ ధార్వార్ క్రేటన్‌లోని జొన్నగిరి గ్రీన్‌స్టోన్ బెల్ట్‌లో భాగంగా ఉంది. ఈ ప్రాంతంలో పురాతన కాలం నాటి శిథిలాలు, రాళ్లను పగలగొట్టిన గుర్తులు, పాత తవ్వకాల ఆనవాళ్లు కనిపిస్తాయి. శతాబ్దాల క్రితమే ఇక్కడ బంగారం వెలికితీసినట్లు ఈ ఆనవాళ్లు సూచిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని ఖనిజ వనరులు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దృష్టిని కూడా ఆకర్షించాయి.స్వర్ణగిరి గోల్డ్ మైన్‌లో ఓపెన్ పిట్ మైనింగ్ విధానాన్ని ఉపయోగిస్తున్నారు. మూడు దశల క్రషింగ్, బాల్ మిల్ గ్రైండింగ్, నెల్సన్ కాన్సంట్రేటర్ గ్రావిటీ సర్క్యూట్ వంటి ఆధునిక సాంకేతిక విధానాలను వినియోగిస్తున్నారు. అలాగే సీఐఎల్ లీచింగ్, ఎల్యూషన్, ఎలక్ట్రో విన్నింగ్, డోరే స్మెల్టింగ్ వంటి ఆధునిక ప్రక్రియలతో కూడిన ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేశారు.జొన్నగిరి గోల్డ్ మైన్ పేరును అధికారికంగా మార్చాలని రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి మేరకు ముఖేష్ కుమార్ మీనా ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇకపై మైనింగ్ ప్లాన్‌లు, చట్టపరమైన అనుమతులు, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ , పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ తదితర అధికారిక రికార్డుల్లో కూడా 'స్వర్ణగిరి గోల్డ్ మైన్' పేరును నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# మైతాపూర్ లో పలువురు మరణించాగా ఆయా కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

**రాయికల్ మండలం జులై,23( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ మైతాపూర్ గ్రామము లో సిందూ కళాకారుని భార్య అయిన గడ్డం జమున ఆకస్మికంగా గుండెపోటుతో మరణించిన ఆమెను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి అయిదు వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం అందజేశారు. గ్రామంలో ఉపాధిహామీ పథకంలో చాలా కాలం నుంచి పనిచేసిన బొమ్మన లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి వెంటనే ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ప్రభుత్వ పరంగా అన్ని రకాల ఆదుకునేందుకు నా వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే గ్రామంలో కోడిమ్యాల శ్రీనివాస్ హైదరాబాద్ లో



మోకాళ్ల శాస్త్ర చికిత్స చేయించు కొని వచ్చిన శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే మిట్టపల్లి సురేందర్ ప్రమాదంలో గాయపడ్డ సందర్భంగా మరియు లంక దాసరి తిరుపతి ఆరోగ్యం బాగ లేనందున వారిని పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బర్కం.మల్లేశం, మాజీ



జడ్పిటిసి సభ్యురాలు గోపి మాధవి, రాజారెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బుస గంగా మల్లయ్య, నెమిళ్ల లతా స్వామి రెడ్డి, అనుమల్ల రమ సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు శివనితి గంగా రెడ్డి, కాయితి రాజేందర్ మిట్టపెల్లి రామన్న, సతీష్, ప్రబాకర్, రాజారాం, రామరెడ్డి,రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లొద్ది పల్లె గ్రామ ఎస్సీ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించండి

**ఎస్సీ కాలనీ ప్రజలకు చనిపోయిన వారిని పూర్చేందుకు సరైన స్మశాన వాటిక లేకపోవడం సిగ్గుచేటు**

**ఎస్సీ మహిళలకు సామూహిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయండి -కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**






**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 23(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం లొద్ది పల్లె గ్రామ ఎస్సీ కాలనీలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్ మధుసూదన్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏ రామకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లొద్దిపల్లె గ్రామ ఎస్సీ కాలనీలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని అందులో ప్రధానమైనది మహిళలకు మరుగుదొడ్లు లేక చెట్ల వెంట గుట్టల వెంట పోవాల్సిన పరిస్థితి ఏర్పడి మహిళల ఆత్మ గౌరవాన్ని కోల్పోతున్నారని స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్నా ఇంకా దళితుల పట్ల వారి కాలనీల పట్ల వివక్ష కొనసా గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు 300 కుటుంబాలకు పైగా ఉన్న ఎస్సీ కాలనీకి 10 సెంట్లు కూడా స్మశానానికి స్థలం లేదంటే ఏ కాలంలో ఉన్నామో అర్థమవుతుందని అన్నారు కాలనీలో మురుగునీరు పోవడానికి కాలువలు సక్రమంగా లేదని మరియు ఆ కాలనీలో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులకు సరైన రక్షణ లేదని అన్నారు ఇప్పటికైనా పంచాయతీ మరియు మండల అధికారులు స్పందించి మహిళలకు మరుగుదొడ్లు చనిపోయిన వారిని పూర్చడానికి స్మశాన వాటికకు భూమిని కేటాయించాలని కాలనీలో సైడు కాలువల నిర్మాణం చేపట్టాలని ప్రాథమిక స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో దళితులందరినీ కూడగట్టు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సలాం భాష రామస్వామి హరికుమార్ స్థానికులు లక్ష్మీదేవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నన్నూరు గ్రామంలోనలుగురు పిల్లలకు రూ.52 వేల 'తల్లికి వందనం' సాయం

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 23(రిపబ్లిక్ న్యూస్)**
పాణ్యం నియోజకవర్గంలోని నన్నూరు గ్రామం బుడగ జంగాల కాలనీకి చెందిన ఓ మహిళకు 'తల్లికి వందనం' పథకం కింద నాకుటుంబంలోని నలుగురు పిల్లల చదువుకోసం మొత్తం రూ.52 వేల ఆర్థిక సాయం బ్యాంకు ఖాతాలో జమైంది. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి, మండల కనిగిరి నాగిరెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలని కోరారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పోయిన సంవత్సరం కూడా నా కుటుంబానికి నా నలుగురు పిల్లలకు. తల్లికి వందనంపడింది, నాలాంటి పేద వాళ్లకు కుటుంబాలకు తల్లికి వందనం పథకం ఎంతో మంచిది, ఈ పథకం ద్వారా పేద విద్యార్థులకు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగమని ఆమె చెప్పారు, నాలాంటి పేద వాళ్లకు పిల్లల్ని చదివించాలంటే చాలా డబ్బు ఖర్చు అవుతుంది కాబట్టి ఈ తల్లికి వందనం



ద్వారా ప్రతి పిల్లలకు డబ్బు పడుతుంది కాబట్టి పిల్లల చదువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదివించగలుగుతున్నాం అంటే దానికి కారణం అమ్మ దీవెన పథకం, కాబట్టి నాలాంటి పేద వాళ్లకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని పేద విద్యార్థులకు చదవాలంటే లక్షల్లో ఖర్చు అవుతుంది కానీ తల్లికి వందనం పేద విద్యార్థులు చదువుకునే అవకాశం కలిగింది, అని చెప్పారు అలాగే ప్రైవేట్ స్కూల్లో చదివాలంటే కూడా లక్షల పేజీలు ఉన్నాయి, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత, ప్రైవేట్ స్కూల్లో కూడా 70% ఫీజులు తగ్గించారు ఇలాంటి కూటమి ప్రభుత్వం మళ్లీ రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను పేద విద్యార్థుల కోసం ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# మెగా పీటీఎం-4.0 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ప్రతి తల్లిదండ్రి భాగస్వామ్యంతో విద్యార్థుల సమగ్రాభివృద్ధే మెగా పీటీఎం లక్ష్యం**

**జూలై 24న జిల్లాలోని 1,391 పాఠశాలలు, 80 కళాశాలలో మెగా పీటీఎం-4.0 నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):** 24వ తేదీన జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 4.0ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి మెగా పీటీఎం ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెగా పీటీఎం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం ఏర్పడి విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, అభ్యాస సామర్థ్యం, ప్రవర్తన, ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలు (ఎఫ్ ఎల్ ఎన్),ఆరోగ్య పరిస్థితి, పాఠశాల అభివృద్ధి తదితర అంశాలపై తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జూలై 24వ తేదీ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జిల్లాలోని 1,391 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 80 కళాశాలల్లో ఒకేసారి మెగా పీటీఎం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ద్వారా తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, దాతలను కూడా కార్యక్రమానికి ఆహ్వానించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించే మెగా పీటీఎంకు తల్లిదండ్రులు, విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. సమావేశంలో సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థుల చదువు, హాజరు, విద్యా ప్రగతి, అభ్యాస స్థాయి, ప్రవర్తన తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించి అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. అలాగే 'తల్లికి వందనం' పథకం కింద లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేసి, పథకం లక్ష్యాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు ముందుగా రూపొందించిన మ్యాపింగ్ ప్రకారం తమకు కేటాయించిన పాఠశాలలకు హాజరై కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం రూపొందించిన మినిట్-టు-మినిట్ కార్యాచరణ ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ప్రభుత్వం నిర్దేశించిన మెనూనే అందించాలని స్పష్టం చేశారు. మెనూలో ఎలాంటి మార్పులు చేయరాదని కలెక్టర్ తెలిపారు. ప్రతి తల్లిదండ్రి మొబైల్ ఫోన్‌లో లీప్ యాప్ ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేయించి, లాగిన్ ప్రక్రియను పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి, యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, మార్కులు, ఆరోగ్య వివరాలు, మధ్యాహ్న భోజన సమాచారం వంటి సేవలను ఎలా వినియోగించుకోవాలో తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా వివరించాలని సూచించారు. అలాగే డోనర్ యాప్ వినియోగంపై కూడా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుతో పాటు హెల్త్ కార్డును తల్లిదండ్రులకు అందజేయాలని ఆదేశించారు. ఇంకా ఆరోగ్య పరీక్షలు పూర్తి కాని విద్యార్థులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో సమన్వయం చేసి పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించి తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల అభ్యాస నాణ్యతను మెరుగుపరిచే దిశగా ప్రతి అధికారి, ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు.

# ఓటర్ల డేటా డిజిటైజేషన్, మ్యాపింగ్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

**ఎనోమలీస్ పరిష్కారంలో నాణ్యతతో కూడిన వేగం చూపాలి**

**మైక్రో ప్లానింగ్‌తో పెండింగ్ మ్యాపింగ్‌లను వేగవంతంగా పూర్తి చేయాలి**

**ఓటర్ల డేటా నిర్వహణలో ఖచ్చితత్వం, సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఓటర్ల డేటా డిజిటైజేషన్, ఫ్యామిలీ మ్యాపింగ్, ఎనోమలీస్ పరిష్కార పనులను తక్షణమే నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఈఆర్వోలతో ప్రత్యేక ఓటర్ల సమగ్ర నమోదు పురోగతిపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 14,05,443 మంది ఓటర్లలో 12,30,715 మంది ఓటర్ల వివరాలు డిజిటైజ్ చేశారని , వీరిలో 26,414 ఓటర్ల మ్యాపింగ్ పూర్తికాలేదని, ప్రతి నియోజకవర్గం ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని ఆదేశించారు. ఓపెన్‌లో ఉన్న రోల్‌బ్యాక్ కేసులను వెంటనే పరిష్కరించడంతో పాటు పెండింగ్ మ్యాపింగ్‌లను పూర్తి చేసి డేటాను సకాలంలో అప్‌డేట్ చేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో కేవలం సంఖ్యల పెరుగుదలకే కాకుండా ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తండ్రి, తల్లి పేర్లలో స్వల్ప తేడాలు, జన్మతేదీల వ్యత్యాసాలు, వయస్సు సంబంధిత సాంకేతిక లోపాలు వంటి ఎనోమలీస్ ను క్షుణ్ణంగా పరిశీలించి సరైన ధృవీకరణ అనంతరమే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధం లేని కుటుంబ సభ్యులతో మ్యాపింగ్ చేయకుండా నిబంధనల ప్రకారం మాత్రమే డేటాను నమోదు చేయాలని సూచించారు. జీరో ప్రగతి నమోదైన మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి, మిగిలిన మ్యాపింగ్‌లను అత్యవసర ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఆర్డీవో, తహసీల్దార్ తమ పరిధిలోని సిబ్బందిని సమన్వయం చేసుకుని పనులను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట అదనపు సిబ్బందిని వినియోగించాలని సూచించారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, మైక్రో ప్లానింగ్‌తో పనులు నిర్వహించాలని, నిర్ణీత గడువులోగా మ్యాపింగ్, డిజిటైజేషన్, ఎనోమలీస్ పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# రాష్ట్రవ్యాప్త విద్యార్థి బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దత

**నీట్ అక్రమాలపై న్యాయం చేయాలని డిమాండ్ -లాఠీచార్జీని ఖండించిన సీపీఐ**



**బనగానపల్లె జులై 24 రిపబ్లిక్ న్యూస్**
నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై న్యాయం చేయాలని, చలో పార్లమెంట్‌కు పిలుపునిచ్చిన విద్యార్థులు, నిరుద్యోగ యువతపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రేపు జరగనున్న రాష్ట్రవ్యాప్త బంద్‌కు సీపీఐ నంద్యాల జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.
నీట్ పేపర్ లీకేజీ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులపై లాఠీచార్జీ చేసిన పోలీసులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరారు. పరీక్షా పత్రాల లీకేజీల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, విద్యార్థులు, ప్రజాసంఘాలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శివయ్య, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి, మండల అధ్యక్షుడు మల్లేష్, సీపీఐ పలుకూరు శాఖ కార్యదర్శి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

**ఈ-క్రాప్ నమోదును వేగవంతం చేయాలి**

**జూలై 31లోగా అర్హులైన ప్రతి రైతు పంట బీమాలో నమోదు కావాలి**

**కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డుల జారీని వేగవంతం చేయాలి**

**పీఎండీఎస్ విధానాలతో వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో సంభవించే ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని పాటు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై వ్యవసాయ శాఖ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాగు ప్రణాళికలు రూపొందించుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. వాటికి బదులుగా మినుము, కంది, జొన్న, సజ్జ, కొర్ర, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేయాలని సూచించారు. జిల్లాలో సుమారు 1.80 లక్షల ఎకరాల్లో సాగు చేసిన పంటల వివరాలను ఎలాంటి ఆలస్యం లేకుండా ఈ-క్రాప్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే పంట బీమా నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి, జూలై 31వ తేదీలోగా అర్హులైన ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమాలో నమోదు చేసుకునేలా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కౌలు రైతులు అధిక సంఖ్యలో ఉన్నందున, అర్హులైన ప్రతి కౌలు రైతుకు సీసీఆర్‌సీ కార్డులు సకాలంలో జారీ అయ్యేలా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధానం ద్వారా నేలలో జీవపదార్థం (బయోమాస్) పెరగడంతో పాటు తేమ ఎక్కువకాలం నిల్వ ఉండి, తక్కువ వర్షపాతం ఉన్నా పంటల ఎదుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సేంద్రీయ వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. చిన్నపాటి వర్షాలతోనే మెరుగైన మొలకలు వచ్చేలా విత్తనాల పెల్లెటింగ్ విధానాన్ని ప్రోత్సహించాలని, అలాగే స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక పంటల మిశ్రమ విత్తనాల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించిన అన్ని సేవలు రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, విత్తనాలు, ఎరువులు, పంట బీమా, ఈ-క్రాప్ నమోదు తదితర సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనా రైతు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అన్ని స్థాయిల్లో అండగా నిలవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు సకాలంలో సాంకేతిక సలహాలు, ప్రత్యామ్నాయ సాగు సూచనలు, విత్తనాలు, పంట బీమా, ఈ-క్రాప్ నమోదు తదితర సేవలను సమర్థవంతంగా అందించి వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# 'ఏపీ అస్త్రం' ఆవిష్కరణ..

**విజయవాడలో 'ఏపీ అస్త్రం' మొబైల్ యాప్‌ను ఆవిష్కరించిన సీఎం**

**ఫ్యూచర్ పోలీసింగ్ సదస్సులో పోలీసు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం**




**అమరావతి, జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు వ్యవస్థను ఆధునిక సాంకేతికతతో పటిష్ఠం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా విజయవాడ పోలీసులు రూపొందించిన 'ఏపీ అస్త్రం' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. విజయవాడలోని అంబేద్కర్ కళా వేదికలో మూడు రోజుల పాటు జరిగిన 'ఏపీ పోలీస్ రిట్రీట్-2026: ఫ్యూచర్ పోలీసింగ్' కాన్ఫరెన్స్ ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం, నేరస్థుల పద్ధతులు పూర్తిగా మారిపోయాయని, ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసింగ్‌లో టెక్నాలజీ వినియోగం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. కేవలం టెక్నాలజీని అందిపుచ్చుకోవడమే కాకుండా, పోలీసు వ్యవస్థ నిర్మాణాన్నే పునః సమీక్షించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు.
భవిష్యత్ పోలీసింగ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ లిటరసీ ఆధారంగా నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని చంద్రబాబు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. 2001లోనే తాను ఫ్యూచర్ పోలీసింగ్ వర్క్‌షాప్ నిర్వహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, అప్పటితో పోలిస్తే నేడు సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం, విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు పెరిగాయన్నారు. వీటిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పోలీసు వ్యవస్థ పెంపొందించుకోవాలని సూచించారు. పోలీసుల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు వారి నైపుణ్యాలను పెంచడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐల అనుభవాన్ని గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి కీలక బాధ్యతలు అప్పగించాలన్నారు. ఇందుకోసం సోషల్ మీడియా, సైబర్ నేరాలు, గంజాయి-డ్రగ్స్ నిర్మూలన, మహిళలపై నేరాల నియంత్రణ, కన్విక్షన్ రేటు పెంపు వంటి అంశాల్లో ప్రత్యేక సర్టిఫికేషన్ కోర్సులను ప్రవేశపెట్టాలని ఆదేశించారు.

# ఉద్యాన పంటలను 'ఎల్-నినో' ప్రభావం నుంచి రక్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ

**నంద్యాల జిల్లాకు 4,000 హెక్టార్ల సూక్ష్మ సేద్య లక్ష్యం**

**ఫార్మ్ పాండ్స్, వీడ్ మ్యాట్, పీఎండీఎస్ విధానాలను విస్తృతంగా అమలు చేయాలి**

**అరటి, ఎండు మిరప, ఉల్లి రైతులందరూ పంట బీమాలో నమోదు కావాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, జూలై 23 (రిపబ్లిక్ న్యూస్):** ఎల్-నినో ప్రభావం కారణంగా ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఉద్యాన పంటల సాగులో నీటి యాజమాన్యం, పంట సంరక్షణ, సూక్ష్మ సేద్య విధానాలను విస్తృతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ఉద్యానశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉద్యాన పంటల సాగులో నీటి యాజమాన్యం, పంట సంరక్షణ, సూక్ష్మ సేద్య విధానాలను అమలు చేయాలన్నారు. రైతుల ఆదాయాన్ని పరిరక్షిస్తూ ఉద్యాన పంటల ఉత్పాదకతను నిలబెట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యాచరణను జిల్లాలో సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ఈ-పంట (2025-26) నమోదుల ప్రకారం జిల్లాలో ఉద్యాన పంటలు గణనీయమైన విస్తీర్ణంలో సాగవుతున్నాయని తెలిపారు. జిల్లాలో యాసిడ్ లైమ్ (నిమ్మ) పంటను 1,374 మంది రైతులు 1,960 ఎకరాల్లో, మామిడి పంటను 5,021 మంది రైతులు 10,902 ఎకరాల్లో, బత్తాయి పంటను 1,476 మంది రైతులు 3,035 ఎకరాల్లో సాగు చేస్తున్నారని తెలిపారు. మొత్తం 7,871 మంది రైతులు 15,897 ఎకరాల్లో ఈ ప్రధాన ఉద్యాన పంటలను సాగు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎల్-నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ తో పాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను బత్తాయి, నిమ్మ, మామిడి తోటల్లో విస్తృతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ చర్యల ద్వారా నేలలో తేమ నిల్వ ఉండటంతో పాటు మొక్కలు వర్షాభావ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. నీటి కొరతను అధిగమించేందుకు తోటల వద్ద ఫార్మ్ పాండ్స్ (రైతు కుంటలు) నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో బత్తాయి తోటలకు 125, నిమ్మ తోటలకు 75 చొప్పున మొత్తం 200 ఫార్మ్ పాండ్స్ నిర్మించాలని లక్ష్యంగా నిర్ధేశించినట్లు కలెక్టర్ తెలిపారు. తోటల్లో నేల తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచి కలుపు మొక్కల పెరుగుదలను నియంత్రించేందుకు వీడ్ మ్యాట్ (మల్చింగ్) వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఇందుకోసం జిల్లాలో బత్తాయి తోటల్లో 350 ఎకరాలు, నిమ్మ తోటల్లో 150 ఎకరాలు, మొత్తం 500 ఎకరాల్లో వీడ్ మ్యాట్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచి ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసేందుకు ఈ ఆర్థిక సంవత్సరానికి నంద్యాల జిల్లాకు 4,000 హెక్టార్ల సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) లక్ష్యాన్ని ప్రభుత్వం కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని డ్రిప్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక నీటి పారుదల పద్ధతులను స్వీకరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు అరటి, ఎండు మిరప, ఉల్లి పంటలు సాగు చేస్తున్న రైతులందరూ తప్పనిసరిగా పంట బీమాలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఉద్యాన రైతులు ప్రభుత్వం అందిస్తున్న మైక్రో ఇరిగేషన్, ఫార్మ్ పాండ్స్, వీడ్ మ్యాట్, పంట బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఇందుకోసం తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాలు లేదా ఉద్యానశాఖ అధికారులను సంప్రదించి అర్హత మేరకు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఎల్-నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనే సాంకేతిక సూచనలను రైతులకు అందించడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com